జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 26 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 18 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:18 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం పన్ను రద్దు

మొత్తం 35 సవరణలకు అనుమతి

లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజాజ్యోతి): ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ

మిగతా1 2లో..

అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వోకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో..

రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

రాజ్యాంగం హక్కుల పరిరక్షణ బాధ్యత స్పీకర్‌దే

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

రెండు గంటల పాటు సుదీర్ఘంగా వాదనలు

విచారణ ఏప్రిల్ 2కు వాయిదా

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజాజ్యోతి): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో

మిగతా 2లో..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో

ఐటీ బిల్లు

- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత
- ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి
- పీఎం కిసాన్ సమ్మాన్‌లో అనర్హుల ఏరివేత ప్రక్రియ
- ఇప్పటికే రూ.416 కోట్లు రికవరీ చేశాం
- లోక్‌సబకు వెల్లడించిన మంత్రి చౌహాన్

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజాజ్యోతి): కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాన్‌కోడ్‌ను

మిగతా 12లో..

జమిలి ఎన్నికల జెపిసి గడువు

పొడిగింపు

లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజాజ్యోతి):' ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు- 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని

మిగతా 2లో..

ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం

రాయ్‌పూర్,మార్చి25(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు.

మిగతా 12లో..

విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశాం
- తప్పుడు లెక్కలపై నిలదీత
- మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి): టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దలుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే

మిగతా 2లో..

ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

మహబూబ్‌నగర్, మార్చి25(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం

మిగతా 12లో..

తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు

గ్రీన్ సిగ్నల్

మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు

మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు



హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి): ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్

మిగతా 2లో..

హోంశాఖ నా ఫేవరేట్

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి): మంత్రి పదవి వస్తదనే అనుకుంటున్నా... కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తాజాగా మీడియా చిట్‌చాట్‌లో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. భువనగిరి ఎంపీ బాధ్యతలు ఇస్తే.. సమర్థవంతంగా నిర్వహించానని గుర్తు చేశారు. తనకు హోంమంత్రి

మిగతా 12లో..

అక్షరానికి సామాజిక ప్రయోజనం కలిగించే

పాత్రికేయ వృత్తిలో

చేరాలనుకుంటున్నారా?

సమాజాభివృద్ధి పట్ల ఆకాంక్ష, భాష మీద పట్టు మీకు ఉంటే ఈ ప్రకటన కచ్చితంగా మీ కోసమే



ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను

జాతీయ తెలుగు దిన పత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

సంప్రదించండి

9440231967

7989694528

సంపాదకీయం

కానరాని ఆర్థిక పునరుత్తేజం !

ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేననడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తే తప్ప ఆర్థిక రంగం బలపడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి దిగజారుతున్నాయి. కేవలం పన్నులు మీద ఉన్న శ్రద్ధ మరోదానిపై కనిపించడం లేదు. ప్రతిదీ పన్నుల కింద జమకట్టం, బ్యాంకుల వడ్డింపులు, వడ్డీల తీరు కారణంగా సామాన్యులకు జీవించడం కష్టంగా మారుతోంది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. డిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. పుస్తెలు చేయించాలంటేనే భయపడే రోజులు దాపురించాయి. అదేపనిగా బంగారం,వెండిధరలు పెరిగి పోతున్నాయి. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళ్లు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది. బ్యాంకులు ఎగవేతదారులను వదిలి సామాన్యుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా..పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు కూడా ప్రజల జీవనంపై తీవ్రప్రభావం చూపుతోంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా మనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 85 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. అనేక అవాంతరాల మధ్య క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థికరంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచం లోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం. వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగగా మన దేశీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి. మనం పండిస్తున్న మిర్చి, పసుపు, పత్తి లాంటి పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. ఇక్కడి ఉత్పత్తులు ప్రజలకు చేరాలి. ప్రభుత్వం సరైన మార్కెంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గితే తప్ప రియల్ రంగం పుంజుకోదు. ఇవన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఆర్థికరరంగం గాడిన పడదు.

విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి-టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల న్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అర్లెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది.

ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం పన్ను రద్దు

మొదటిపేజీ తర్వువాయి..

ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25

కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు-కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల్ర వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాల్రకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు-4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క్ వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు- చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ-లో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు- చేశారు. కమిటీ- కాలపరిమతి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతోఏర్పాటు- చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ- కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

రి÷-లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీసులు ఎటువెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన వీధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు- పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు-ందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు- సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా.. తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

PUBLIC NOTICE

This to inform to the general public at large that, Rathod Santosh S/o Rathod Seetharam R/o H.No.62, Ch. Khanapur, Dist. Adilabad is the owner of Plot No. 938, in Sy.No.72/17, measuring 36'x50'=1800 Sq Fts, situated at Battisawargaon, Mdl & Dist. Adilabad, within the limits of Adilabad Municipality.

That, the original link document No. 5201/2011 is lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title. If any one finds the above document kindly handover to undersigned.

If no objection is received within 7 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived

Dt: 25-03-2025

Bipin Kumar Patel
Advocate,
ADARSH Building,
N.H.No.7, Adilabad
Cell: 9440005500

పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ

హైదరాబాద్,మార్చి25(ప్రజాజ్యోతి):

బెట్టింగ్ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది.ఈక్రమంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు.

మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్ వేశారు. తనపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్ చేయాలంటూ హైకోర్టులో యాంకర్ పిటిషన్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అలాగే యూట్యూబర్ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతా చౌదరి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమెకు మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

CHANGE OF NAME

I, **SHAMS UL HAQ S/O SYED ISRARUL HAQ (old name)** born on 30-06-1954 at Adilabad earlier was Holding Passport No. AA885069 DT: 17-03-2025 hereby changing my Name and henceforth in future I would be known as **SYED SHAMSHUL HAQ S/O SYED ISRARUL HAQ (new name)** H.No. C-2-2-333 Amabedkarnagar, Adilabad-504001, Telangana State.

DECLARANT.
SYED SHAMSHUL HAQ
S/O SYED ISRARUL HAQ
PLACE: ADILABAD
DATE: 26-03-2025

స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి : ఎ.పురుషోత్తం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రజా జ్యోతి) : జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంగా అరత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. బి.సి., ఈ.బి.సి. / ఈ.డబ్ల్యు.ఎస్. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించేందుకు ప్రణాళిక ఆమోదించడం జరిగిందని తెలిపారు. అరత గల అభ్యర్థులు ఆన్లైన్లో https://tgobmmsnew.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని, అరత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరాలు https://tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో పొందుపర్చడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అరత గల అభ్యర్థులు ఏప్రిల్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల ప్రత్యేక చర్యలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రజా జ్యోతి) : జైపూర్ మండల పరిధిలోని ఇందారం ఎక్స్ రోడ్ నుండి గోదావరి బ్రిడ్జి వైపు గల ప్రధాన రహదారి వెంబడి సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మంగళవారం పౌనూర్ ఎక్స్ రోడ్ వద్ద మూడు కెమెరాలను, ఐ కే వన్ ఎ గని దారి చౌరస్తాలో రెండు కెమెరాలు కమ్యూనిటీ పోలీస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటును ఎస్సై శ్రీధర్ తో కలిసి ఏసీపి వెంకటేశ్వర్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కొందరు ఎక్కువగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా పోలీసు వారి దృష్టికి వచ్చిందన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరనిగా ఉంటుందన్నారు.నేరాలు జరిగినప్పుడు ప్రజలు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వివరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాలు అదుపులో ఉంటాయన్నారు.ఇందారం సమీపంలో జరుగుతున్న నేర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన రామారావు పేట, ఇందారం గ్రామ ప్రజలను అభినందించారు.

గౌడ గీత వృత్తిదారులకు వెంటనే లైసెన్సులు మంజూరు చేయాలి

– జై గౌడ జాతీయ కమిటీ కొమరం భీం జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

కొమురం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 25 ప్రజా జ్యోతి : ముక్కోటి దేవతలకు ఈత తాటి చెట్ల ద్వారా వచ్చే సురా పానాన్ని అందించిన గీత గౌడ వృత్తి నేడు కలియుగంలో గౌడ గీత వృత్తిదారుల జీవితాల్లో దిన దిన గండం గా మారిన పరిస్థితి రోజురోజుకు పెరుగుతున్న ఈత తాటి వనాల నరికివేత ని తక్షణమే ప్రభుత్వం అరికడుతూ అరత గల గీతా వృత్తిదారులకు వెంటనే టిప్ టి టి పి టి లైసెన్సులను మంజూరు చేయాలని జై గౌడ జాతీయ కమిటీ కొమురం భీం జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బైరగోని సతీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ గీత వృత్తిదారులను ప్రత్యేకంగా గుర్తిస్తూ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న గౌడ్ అన్నలకు ఉపాధి కల్పిస్తూ పల్లెల్లో గౌడ్ అన్నలకు ఈత తాటి వనాలు పెంచేందుకు ప్రభుత్వ భూమిని కేటా యిస్తూ గౌడ వృత్తిదారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈత తాటి వనాలు పల్లెల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగయ్య ప్రమాదం నెలకొన్న పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం నర్సరీలలో ఈత తాటి వనాల పెంపకాన్ని ప్రారంభించినప్పటికీ గౌడ వృతిరేక శక్తుల వల్ల నాశనం అవుతున్న గీత వృత్తిని కాపాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో ఈత తాటి వనాల పెంపకానికి గౌడ వృత్తిదారులకు ప్రభుత్వ భూములు కేటాయించి అందులో ఈత తాటి వనాలను పెంచి గౌడ గీత దారులకు దోహదపడాల్సిన అవసరం ఉంది కొమురం భీం జిల్లా కేంద్రంలో గౌడ గీతా వృత్తిదారులు తమ వృత్తి నిర్వాణకై ప్రభుత్వ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న కూడా నేటికీ కొన్ని మండలాల గౌడ గీతా వృత్తి దారులకు లైసెన్సులు మంజూరు చేయకపోవడం ఎంతవరకు న్యాయం సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే దరఖాస్తు చేసుకున్న గౌడ గీతా వృత్తిదారు లకు లైసెన్సులు మంజూరు చేసి మా గౌడనులకు న్యాయం చేయాలని కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా మద్ది కార్తీక్ కుమార్

ప్రజాజ్యోతి మార్చి 25(చెన్నూర్) : చెన్నూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మద్ది కార్తిక్ కుమార్ అధ్యక్షుడిగా, ఎస్. రమేష్ ఉపాధ్యక్షుడిగా, ఎస్. నిరంజన్ ప్రధాన కార్యదర్శిగా, బి. రాజేష్ జాయింట్ కార్యదర్శిగా, పి. లక్ష్మణ్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మద్ది కార్తీక్ కుమార్ మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానాని, అలాగే బార్ అసోసియేషన్‌కు మరింత బలాన్ని చేకూర్చేలా కార్యక్రమాలను రూపొందిస్తానాని న్యాయవాద వృత్తిలో సోదరభావాన్ని పెంపొందించి, న్యాయ సేవలను మరింత సమర్థంగా అందించేందుకు కృషి చేస్తా అన్నారు సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించి, న్యాయవాదుల వృత్తిపరమైన ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తా అన్నారు. అలాగే, బార్ అసోసియేషన్‌లో సౌకర్యాల విస్తరణ, న్యాయవాదుల శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సంఘ సభ్యులు పాల్గొని కొత్త కమిటీకి అభినందనలు తెలియజేశారు.

గంజాయి నియంత్రణపై పటిష్ట నిఘా : పోలీస్ కమిషనర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రజా జ్యోతి) : నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందనే అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రవాణా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సిపి కిశోర్ ఝా హెచ్చరించారు.ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు.చిత్తశుద్ధితో పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు తప్పకుండా లభిస్తుంది అని తెలియజేశారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి.కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐలు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

"ఒకే దేశం- ఒకే ఎన్నిక"తో దేశాభివృద్ధి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

బెల్లంపల్లి, మార్చి 25(ప్రజాజ్యోతి) : దేశమంతా ఒకే సారి ఎన్నికలు జరిగితే ఎన్నికల వ్యయం తగ్గి దేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటిసి సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. మంగళవారం రోజున "ఒకే దేశం ఒకే ఎన్నిక" కార్యక్రమం కన్నెపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, భీమిని మండలంలోని మల్లిడి గ్రామంలో కొంక సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏమాజి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ దేశంలో ఎన్నికల వ్యయం 4.30 లక్షల కోట్లు అవుతున్నదని, ప్రతి సారి ఎన్నికలు జరిగితే ప్రజా ధనం వృధా అవుతున్నదని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా నష్టపోతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు తమ ఉనికి పోతుందని ఒకే దేశం ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ అంశాలన్నింటినీ గమనించి వారికి బుద్ధి చెప్పి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామయ్య యాదవ్, కొంకా సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, అజ్మీర శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్, కాన్నేపల్లి మాజీ సర్పంచ్ పుల్లూరి రాజయ్య, బతిని రమేష్ , వెంకటేష్, శేఖర్, కంక శ్రీనివాస్ , విజయ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి, మార్చి 25(ప్రజాజ్యోతి) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలియజేశారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, పోతరాజుల తిరుపతి, ఆర్ ఎం పి డాక్టర్ పేరం రమేష్, ఆరెల్లి కుమార్, మరియు దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రజా జ్యోతి) : లింగ నిర్ధారణ పరీక్ష చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ లతో కలిసి పి.సి.పి.ఎన్.డి.టి. గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 52 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ ఆసుపత్రులలో, 48 ప్రైవేట్ వైద్యుల ద్వారా సెంటర్లు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో "బ్రూణ హత్యలు ఆపేద్దాం.. ఆడపిల్లలను రక్షించుకుందాం..." అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే ఒక స్నేహితురాలు, ఒక సోదరి, ఒక బామ్మ, ఒక ఇల్లాలు, ఒక తల్లిని కోల్పోతామని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలలో తగ్గిన బాలికల నిష్పత్తిపై సమగ్ర విచారణ జరుపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో అన్ని సౌకర్యాలు ఉండాలని, వైద్యుల వివరాలు, అందిస్తున్న సేవల సంబంధిత ధరల పట్టిక ప్రదర్శించాలని, స్కానింగ్ మిషన్ వద్ద ఎలాంటి పోస్టర్లు ఉంచకూడదని, స్కానింగ్ సెంటర్ విశాలంగా ఉండాలని తెలిపారు. అనుమతి కలిగిన స్కానింగ్ సెంటర్ సంబంధిత వైద్యులు అందుబాటులో లేని సమయంలో ఆయా స్కానింగ్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. క్రొత్తగా 5 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రతిపాదనలలో అన్ని సౌకర్యాలు కలిగిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేసిన వారి వివరాలను హార్డ్‌స్క్ భద్రపరచాలని, గర్భవతుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలని, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ పరికరాలు, ఎక్స్–రేలకు సంబంధించిన వైద్యులు, సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉండాలని, లేని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు ప్రకారం 268 ప్రైవేట్ ఆసుపత్రులు (డెంటల్, ల్యాబ్లు, పిజియోథెరపి, క్లినిక్లు, ఆయుష్ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు) నమోదు చేసుకోవడం జరిగిందని, అన్ని కేంద్రాలను బృందాల ద్వారా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు అందుబాటులో లేని కేంద్రాలను మూసి ఉంచాలని తెలిపారు. జిల్లాలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి.లు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు, ప్రైవేట్ ఆయుర్వేద వైద్యులు అల్లోపతి వైద్యం చేయకూడదని, ఒకవేళ చేసినట్లుగా నిర్ధారణ అయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా.ఎ.ప్రసాద్, డా.కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఎస్.ఓ. కాంతారావు, ఎన్.జి.ఓ.లు డా.రాధిక, ఐ.ఎం.ఎ. అధ్యక్షులు డా.రమణ, సి.ఐ. ప్రమోద్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలి : జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25 (ప్రజా జ్యోతి) : జిల్లాలో పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో పురపాలక సంఘాల కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛభారత్లో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యంపై పకడ్బంధీగా చర్యలు చేపట్టాలని, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పెయింటింగ్ తో సహా అన్ని పనులను పూర్తి చేయాలని తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థల పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్సు, ఆస్తి పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. నూతన భవన నిర్మాణాలు, లే–అవుట్ల అనుమతులు, పారిశుద్ధ్యం, కూరగాయల యార్కెట్, విద్యుత్ చార్జీలు, తైబజార్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఇతర అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీలకు అన్ని మార్గాలలో ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్.–2020 పథకంలో భాగంగా అరులైన అభ్యర్థుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎఫ్.టి.ఎల్. పరిధిలో చేపట్టిన నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో సరైన అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాల వివరాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలతోనే దేశాభివృద్ధి సాధ్యం

◆ దుర్గం అశోక్, బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజాజ్యోతి మార్చి 25(చెన్నూర్) : చెన్నూర్ మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భాజపా మండలాధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, రాపర్తి వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వల్ల దేశానికి కలిగే ప్రయోజనాలను గురించి దుర్గం అశోక్ వివరించారు. ప్రస్తుతం దేశంలో ప్రతి ఏడాది ఏదో ఒక రాష్ట్ర లేదా లోకసభకు ఎన్నికలు జరుగుతుండటంతో ఎన్నికల వ్యయం పెరుగుతోందని, ఎన్నికల కోడ్ అమలులోకి రావడం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యమవుతున్నాయని ఆయన తెలిపారు. ఒకే సమయంలో అన్ని ఎన్నికలు జరిగితే ప్రభుత్వ పరిపాలనలో నిరంతరం కొనసాగుతుంది. ఎన్నికల వల్ల ఏర్పడే ఆర్థిక భారం తగ్గిపోతుందని, ప్రజలకు కూడా ఈ విధానం ఎంతో సౌలభ్యంగా ఉంటుందని ఆయన వివరించారు. అలాగే, దేశ అభివృద్ధి కోసమే ఈ విధానం రూపొందించాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో దీనిపై అవగాహన పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దుర్గం అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల ఇంచార్జ్ నాగేశ్వరరావు, కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామన్న, చెన్నూర్ కార్యదర్శి రాజబాబు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ కొటారి వెంకటేష్, భూత్ అధ్యక్షుడు బైరి భూమా గౌడ్, చెవ్వ రాజకుమార్, రాజారాం, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ ఫ్రాడ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

రామకృష్ణాపూర్, మార్చి25 (ప్రజాజ్యోతి) : రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్లో సైబర్ ఫ్రాడ్ గురించి పట్టణ ఎస్సై జి రాజశేఖర్ మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల, మోసపూరితమైన ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్, ఆన్లైన్ ద్వారా సైబర్ ఫ్రాడ్ ఏ విధంగా జరుగుతుందో పాఠశాలలోని విద్యార్థులకు వివరించడం జరిగింది.టెక్నాలజీ కాలంలో ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు.ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. అదేవిధంగా మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క అమ్మాయి స్వీయ రక్షణకు విద్యను నేర్చుకొని ఎల్లప్పుడు ధైర్యంగా ఉండాలన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొనాలని, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఎస్ఐ కోరారు.

చెరువుల్లో మట్టి దోపిడీ..

ప్రజాజ్యోతి మార్చి 25(చెన్నూరు) : చెరువులనే లక్ష్యంగా చేసుకొని కొందరు అక్రమార్కులు యదేశ్చగా మట్టి తవ్వకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గంలో అక్రమ దందాలకు తావు లేదని పేర్కొంటూ, అక్రమ దందాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించినప్పటికి పలువురు రెవెన్యూ అధికారుల సహకారంతో ఎమ్మెల్యే ఆదేశాలను సైతం తుంగలో తొక్కి చెన్నూర్ మండలం సోమన్ పల్లి గ్రామంలోని ఎర్ర చెరువులో తవ్వకాలు చేపట్టి మట్టి దందా నిర్వహిస్తున్నారు. సోమన్ పల్లి గ్రామంలోని అధికార పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ ఎమ్మెల్యే ఆదేశాలను భేఖాతరు చేస్తూ రాత్రింబవళ్ళు తేడా లేకుండా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపట్టడం స్థానికంగా విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేక్ ఆదేశానుసారం సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డీఈ వేణు ను వివరణ కోరగా, విచారణ జరిపి చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జోగులాంబ ఆలయ పరిసరాల అభివృద్ధి, సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

గద్వాల మార్చి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం,ఆలంపూర్ యొక్క ఆధ్యాత్మిక/యాత్రా అవసరాలు,స్థిరమైన పర్యాటకాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రధాన ప్రణాళికపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కొరకు ఏర్పాటైన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలంపూర్ పునరుద్ధరణ ప్రణాళికను ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆలంపూర్ తెలంగాణలో ఏకైక శక్తిపీఠంగా ఉన్నందున,దీని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని దేవాలయ అభివృద్ధితో పాటు పర్యాటక అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు,ఆలయ పరిసరాల అభివృద్ధి,మరియు సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.ప్రసాద్ పథకం భవనానికి నీటి సరఫర కోసం మున్సిపల్ కమిషనర్,ఇంట్రా ఈ.ఈ,పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు నది నుంచి నీటి శుద్ధి విషయంపై ఫీల్డ్ విజిట్ నిర్వహించి15 రోజుల్లో వ్యయ అంచనాలను సమర్పించాలన్నారు.ప్రసాద్ పథకం భవనాన్ని టూరిజం శాఖ అధికారులు వెంటనే దేవదాయ శాఖకు అప్పగించాలని సూచించారు.దేవాలయానికి అనుసంధానించే రహదారుల అభివృద్ధికి గాంధీ జంక్షన్ నుండి ఆలయం వరకు రహదారి వివరాలు సిద్ధం చేయాలని,మురుగునీటి కాలువ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టంను,భక్తులకు త్రాగునీటి సదుపాయంతో పాటు క్లాక్ రూమ్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. హైదరాబాద్-కర్నూలు నుండి ఆలంపూర్ మార్గాల్లో దిశానిర్దేశక బోర్డులు,నంది %డ% శివ చత్రువుల్లో సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే బస్టాప్,ఆటోస్టాండ్ అభివృద్ధి,సైన్‌బోర్డులు,గోడలపై పెయింటింగ్ పనుల కోసం ఫీల్డ్ విజిట్ నిర్వహించి 15 రోజుల్లో లైన్ అంచనాలను సమర్పించాలని ఆర్‌అండ్‌బి శాఖకు ఆదేశించారు. ప్రస్తుత పార్కింగ్ ప్రాంతంలో మొక్కలు నాటి గ్రీనరీని పెంచాలని, టాయిలెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక శాఖ అధికారులకు ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో శుభ్రత నిర్వహణ,పచ్చదనం పెంపొందించేందుకు వృక్షార్చన, చెట్లను నాటడం,పర్యావరణ అనుకూల అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.దేవాలయం వద్ద అభివృద్ధి పనులు చేపట్టేందుకు శాఖల వారీగా వారం రోజులలో ప్రతిపాదనలను అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీవో శ్రీనివాసరావు, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు,అసిస్టెంట్ స్థాపతి గణేష్, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి,టెంపుల్ డిజైనర్ గోవింద హరి,ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, అలంపూర్ తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు,ఆర్ అండ్ బి ఎస్.ఈ.వనజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది

- 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి

జడ్చర్ల మార్చి 25 (ప్రజా జ్యోతి) చెరువులను కాపాడే బాధ్యత ప్రతి

ఒక్కరిది అని 24వ వార్డ్ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో ఊరకుంట చెరువులోని కొందరు అక్రమంగా వేస్తున్న బోరును నిలిపి వేయించారు.మంగళవారం రోజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పర్మిషన్ ఇచ్చేటప్పుడు బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయా లేదా ప్రోహిబిటెడ్ ఏరియాలో ఉన్నాయా పరిశీలించి ప్రభుత్వ ఆస్తులతో పాటు భూములను విచారణ చేసి పర్మిషన్ ఇచ్చే బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

సారంగంలో మరో మృతదేహం లభ్యం

- నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహం తరలింపు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ మార్చ్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలో ఎస్ ఎల్ బి సి సొరంగంలో గత నెల 22వ తేదీన పనుల నిమిత్తం లోపల కు వెళ్లిన కార్మికుల సొరంగం పైకప్పు కూలిన సంఘటనలో 8 మంది సజీవ దహనమైన సంఘటన విషయం విధితమే సహాయక చర్యల్లో భాగంగా మంగళవారం మరో మృతదేహాన్ని రెస్క్యూ బృందాలు వెలికి తీశాయి.. అధికారుల వివరాల మేరకు మృతిని వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు మనోజ్ కుమార్(51) స్వగ్రామం బంగర్ మావు జిల్లా సఫి పుర ఉన్మాన్, రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ పనిచేస్తున్న కంపెనీ జయప్రకాష్ అసోసియేట్స్ లో సొరంగం లోపల కార్మికులుగా విధులు నిర్వహిస్తూ ,మృత్యువాత పడ్డాడు, కాగ పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు, మృతునికి భార్యతో పాటు ఇద్దరు సంతానం ఉన్నారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతుని స్వగ్రామానికి ప్రభుత్వపరంగా తరలిం చనున్నారని విశ్వసనీయమైన సమాచారం. ఇదిలా ఉండగా ఈ సొరంగం ఘటనలో గల్లంతైన ఇంకో 6 మంది జాడ తెలియాల్సి ఉంది. ఈ ఆపరేషన్ ఎస్ ఎల్ బి సి టన్నెల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సింగరేణి రెస్క్యూ కంపెనీలతోపాటు వివిధ ర్యాట్హోల్ మైనర్స్ ఏజెన్సీలు సహాయక చర్యలు నిమగ్నమయ్యారు, సొరంగంలోపల షిఫ్టుల వారిగా 600కు పైగా సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు పాల్గొంటున్నారని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. కాగా ఎన్ని అవతారాలు, అవరోధాలు ఏర్పడ్డ మిగతా మృతు దేహాలను వెలికి తీస్తామని ఉన్నత అధికారులు కలెక్టర్ భగవత్ సంతోష్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించిందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు.

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

- శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి - బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి - ఏసీపి శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూలు, మార్చి 25 ప్రజా జ్యోతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసీపీ శ్రీరామ్ ఆర్య అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు లీగల్ సే లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీమ్ పై అవగాహన కల్పించడానికి లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్స్ నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసీపి శ్రీరామ్ ఆర్య బాలల హక్కుల పై వివరిస్తూ 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలని, అమ్మాయిలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098లో టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవచ్చని తద్వారా బాలికలకు రక్షణ లభిస్తుందని ఫోక్సో చట్టం అమ్మాయిలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత చదువు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.ఉచిత న్యాయ సలహా కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలని అన్నారు.అదేవిదంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని అన్నారు.అనంతరం డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పెయింటింగ్, డిబేట్ మరియు పోస్టర్ మేకింగ్ లో పోటీలు నిర్వహించి విజేతలకు శ్రీరామ్ ఆర్య చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత వలన దుప్పటి కప్పుకొని వెళ్తున్న విద్యార్థులు

- ఎండలు ఎక్కువ ఉండడంవల్ల ఎవరు కూడా ఎండకు ఎక్కువ తిరగకూడదు
- ఎండలు ఎక్కువ ఉండడం వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- ఎండ వడ కొట్టడంతో అనారోగ్యానికి గురవుతారు

ఎఅలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 25: అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ లో ఉదయం హాస్టల్ నుండి స్కూల్ కి వెళ్ళేటప్పుడు మధ్యాహ్నం ఎండలు ఎక్కువ ఉండడంతో ముందు ఆలోచనతో విద్యార్థులు దుప్పటి తీసుకొని వెళ్లడం జరిగింది.మరియు స్కూల్ వదిలిన తర్వాత హాస్టల్ కి వెళుతున్న విద్యార్థులు ఎండ తీవ్రతకు తట్టుకోలేక అందరూ కలిసి ఒక దుప్పటిని కప్పుకొని హాస్టల్ కు వెళు తున్న దృశ్యం అలంపూర్ లో చూస్తున్నాం,ఎండ త్రీవ్రత 41 సెంటీగ్రేడ్ కు చేరుకుంది రాను రాను రోజులలో ఎండ తీవ్రత అవుతున్నది కాబట్టి విద్యార్థులు గాని ఇతరులు ఎవరైనా గాని ఎండలో తిరగకుండా జాగ్రత్త చూసుకోవాలని తెలియపరుస్తున్న ప్రజాజ్యోతి రిపోర్టర్ గోపాల్.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొలువుల జాతర

- నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన ధ్యేయంగా ముందుకెళ్తాం
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- విజయవంతమైన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా

కల్వకుర్తి, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన ధ్యేయంగా ముందుకెళు న్నామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 68 పైచిలుకు కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొన్నాయి ఈ జాబ్ మేల కి 2500 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరవ్వగా ఉద్యోగాలకు ఎంపికైన 230 మంది అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన ధ్యేయంగా ముందుకెళ్తున్నామని నియోజకవర్గంలో దాదాపు పదివేల యువతకు ఉద్యోగాల అవకాశాలు అందించేందుకే ప్రతి దినం పనిచేస్తున్నామని వారు తెలిపారు. కల్వకుర్తి ప్రాంత యువత కోసమై ప్రతి సంవత్సరం కూడా సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేస్తూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సుభాషిని, వారితోపాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజ్, శ్రీను నాయక్, శివ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాలెం వెంకన్న ఉండి లెక్కింపు

నాగర్ కర్నూలు, మార్చి 25 ప్రజా జ్యోతి బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపును నాగర్ కర్నూల్ దేవాదాయ శాఖ జిల్లా పర్యవేక్షకులు వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక సభ్యులు విష్ణుమూర్తి ఆధ్వర్యంలో భక్తులచే నిర్వహించారు. జనవరి 23 నుండి నేటి వరకు వెంకన్న ఆలయం శివాలయం పరిధిలోని హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయం 3,17,864 రూపాయలు నగదు,35 గ్రాముల బంగారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారికి మడుపులు,కానుకలు సమర్పించినట్లు ఆలయ నిర్వహణ అధికారి సిహెచ్ రంగారావు తెలిపారు.అనంతరం హుండీ లెక్కించిన భక్తులకు, పూజలలో పాల్గొన్న భక్తులకు స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేకంగా నివేదించిన తీర్థప్రసాధారణం వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

బ్యాంక్‌లో కరెంటు కష్టాలు.. ఖాతాదారుల అవస్థలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 25 (ప్రజా జ్యోతి): యూనియన్ బ్యాంక్ మఖ్తల్ బ్రాంచ్ లో కరెంటు లేక బ్యాంకులో ఉన్నటువంటి జనరేటర్ పని చేయకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.మంగళవారం. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ లో కరెంటు లేక ఒకపక్క జనరేటర్ పని చేయకపోవడంతో బ్యాంకులో ఖాతాదారులు ఏమి తోచలేని పరిస్థితిలో బ్యాంకు ముందు గంటల తరబడి ఉండిపోయారు. ఇదేమిటని ఖాతాదారులు ప్రజలు అడగగా బ్యాంకు మేనేజర్ ను నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ కాలం గడుపుతున్నారని, మఖ్తల్ మండల యూనియన్ బ్యాంక్ బ్రాంచ్లో కరెంటు కష్టాలు ఉండడం ఏంటని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

యువకులు బెట్టింగ్‌కు పాల్పడరాదు

- సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి: ఊట్కూర్ ఎస్సై కృష్ణంరాజు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 25 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రజలకు, యువకులకు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడరాదని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎస్ఐ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువకులు ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడరాదని సూచించారు. బెట్టింగ్స్ వల్ల ఆర్థికంగా నష్టపోయి, ఆత్మహత్యలకు దారితీస్తాయని, డబ్బులు లేకపోతే దొంగతనాలకు పాల్పడతారని అలాంటి వాటికి దూరంగా ఉండాలని, తమ పిల్లలు చుట్టుపక్కల వారు బెట్టింగ్ కు పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎవరి పైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ మహేష్, విజయ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లిల ముహూర్తాలు

- ఏప్రిల్ నెలలో ముహూర్తాల జాతర

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 25: పెళ్లిల ముహూర్తాలు ఏప్రిల్ నెలలో ఏకంగా 9 పెళ్లి ముహూర్తాలు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు.ఒకే నెలలో ఇన్ని మంచి రోజులు ఉండడం చాలా అరుదు.ఏప్రిల్ 1 నుండి 13 వరకు మూఢాలు.ఈ సమయంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు.ఆతర్వాత 9 ముహూర్తాలు ఉన్నాయి. ఏప్రిల్ 14,16, 18,19,20,21,25,29,30 తేదీల్లో ముహూర్తాలు ఉండటంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది మంది వివాహాలు జరగనున్నాయి.

ఘనంగా యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి) : చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ అభి వృద్ధి ప్రదాత జన హృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా బాణా సాంచ పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా యువ నేతకు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు.. ఆయన పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెళ్లి నర్సయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి కార్య దర్శి మంద యాకయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షుడు రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్ తప్పెట రమేష్ మాజీ ఎంపీటీసీలు ఆవుల రాములు రమాబాయి మైబు సింగ్ రాథోడ్ ఎస్సి సెల్ ఎస్టీ సెల్ బీసీ సెల్ కిసాన్ సెల్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రమేష్ వీరన్న నాయక్ విజేందర్ సంపత్ రెడ్డి అమీరుద్దీన్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మజ్జిక రాంబాబు ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ ఈర్యా నాయక్ ప్రభాకర్ కనకమల్లు నర్సింహ వీరస్వామి నాయకులు బొంత శ్రీను కుండే కుమారస్వామి మెంతుల రమేష్ కరుణాకర్ బాణోత్ వీరన్న నాయక్ చెవ్వ వెంకన్న శ్రీనివాస్ రెడ్డి జెపాల్ రెడ్డి కందిక సునీల్ నారాయణ రెడ్డి కణ్ణమ్ సందీప్ లావుడ్యా వెంకన్న కుమార స్వామి మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కాయజ్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు యువజన కాంగ్రెస్ నాయకులు తప్పేట వెంకటేశ్వర్లు రెడ్డబోయిన చంద్ర మౌళి మైదం రాకేష్ తేజవత్ శివ ఒంటరి అశోక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి ఎఫెక్ట్.

స్పందించిన పంచాయితీ అధికారులు

చికెన్ మటన్ దుకాణా దారులకు కౌన్సిలింగ్

ప్రజాజ్యోతి
23 Mar 2025 - Page 5

రోడ్డు వెంబడి కోళ్ల వ్యర్థాలు

మంగపేట మార్చి 22 ప్రజాజ్యోతి : మండల కేంద్రం లోని కోమటిపల్లి వెళ్ళే ప్రధాన రహదారి మార్గంలో గల సంజీవ్ నాగు వెంబడి మండల కేంద్రానికి చెందిన చికెన్, మటన్ షాపుల నిర్వాహకులు బాయిలర్, పౌరం కోళ్ళ వ్యర్థాలను పడేస్తున్నారు. ఆ వ్యర్థాల నుంచి వస్తున్న కంపకు ఆ దారి వెంట వెళ్లే వారు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. జాగా ఈ మార్గంలో ప్రయాణించే ఉదయం వాకింగ్ వెళ్ళే వారు, వాహనదారులు, పాదచారులు అసౌకర్యానికి గురవుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వ్యర్థాలు దుర్వాసన వెదజల్లుతున్నాయని, జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉందేమోనని వాహనదారులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కోళ్ళ వ్యర్థాలను రోడ్డ పక్క పారేసి ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తున్న చికెన్ షాపుల నిర్వాహకులపై గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

మంగపేట మార్చి 25 ప్రజాజ్యోతి : రోడ్డు వెంబడి కోళ్ళ వ్యర్థాలు అంటూ గత రెండు రోజుల క్రితం ప్రజాజ్యోతి దిన పత్రికలో వచ్చిన కథనానికి పంచాయితీ అధికారులు స్పందించారు. మంగళవారం మండల కేంద్రంలోని చికెన్, మటన్ దుకాణా దారులతో మంగపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోళ్ళ వ్యర్థాలను డంపింగ్ యార్డు నందు వేయాలని సూచించారు.ఎక్కడపడితే అక్కడ, రోడ్ల ప్రక్కన కోళ్ళ వ్యర్థాలను వేయవద్దని తెలిపారు, లేనియెడల మొదటి దఫా 500/- జరిమానా విధిస్తామని మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయితీ సెక్రటరీ బోట సురేష్ దుకాణా దారులకు తెలిపారు.కాగా రోడ్ల ప్రక్కన కోళ్ళ వ్యర్థాలను వేయడంతో రోడ్డు పై నుండి వెళ్లాలంటే దుర్వాసన భరించలేకపోతున్నానమని ప్రజల అవస్తను అధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చేసిన ప్రజాజ్యోతి దిన పత్రికకు పలువురు అభినందనలు తెలిపారు.

పేద ప్రజల కష్టాలు, సుఖాల్లో పాలుపంచుకుంటా.

ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, మార్చి 25, ప్రజా జ్యోతి : రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్న ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనివార్య కారణాలతో మరణించిన పలువురి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా రాయపర్తి తిరుమలయ్య పెళ్లి గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శలు చేసి ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు. ఈ సందర్భంగారాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బొమ్మేర ప్రమీల ఇటీవల అనారోగ్యం తో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్. రాయపర్తి మండల కేంద్రంలో మహబూబ్నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉండాడ సురేష్ భార్య అనారోగ్యంతో చికిత్స పొందగా ఆమెను ఇంటి వద్ద పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే మండల కేంద్రంలోని కసర బోయిన కొమురయ్య తదితరులను పరామర్శించే ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.అర్.అర్. ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గజావెల్.

ఎల్కతుర్తి విశాల సహకార సంఘం 70వ మహాజన సభ..

- మా పాలకవర్గంతో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంది..
- సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్..

ఎల్కతుర్తి మార్చి 25 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా ఎల్క తుర్తి మండల కేంద్రంలోని ది ఎల్కతుర్తి విశాల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మహాజనసభ నిర్వ హించడం జరిగింది ఈ మహాసభకి పాలకవర్గ సభ్యులు సంఘ డైరెక్టర్లు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొ న్నారు. సభను ఉద్దేశించి సంఘం సీఈవో తిరుపతి మాట్లాడుతూ. విశాల సహకార సంఘం యొక్క అభివృద్ధి లావాదేవీలు వివరాలు రైతులకు వివరించడం జరిగింది అనంతరం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ. విశాల సహకార సంఘం యొక్క పాలకవర్గం డైరెక్టర్ల రైతుల వల్ల ఇప్పటివరకు అభివృద్ధి దిశగా సాగుతూ వస్తుందని తెలియజేశారు అంతకు ముందు ఉన్న పాలకవర్గం సంఘాన్ని రెండు కోట్ల వరకు నష్టపరచడం జరిగిందని దాని రికవరీ దిశగా కోర్టులో విచారణ చేపడుతున్నామని అన్నీ కూడా సంఘానికి అనుకూలంగా తీర్పు వచ్చాయని త్వరలోనే రెండు కోట్ల రూపాయలు రికవరీ జరుగుతుందని చెప్పారు మా పాలకవర్గం వచ్చినప్పటి నుంచి సీ గ్రేడ్ లో ఉన్న ఎల్కతుర్తి విశాల సహకార సంఘాన్ని ఏ గ్రేడ్ కి తీసుకురావడం జరిగిందని అన్నారు ఇదంతా పాలకవర్గం రైతుల సహకారంతోనే జరిగిందని తెలిపారు సంఘం అభివృద్ధికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశాల సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, డైరెక్టర్లు, లోకిని సూరయ్య, బచ్చు వెంకట్రావు, కాగితాల శ్రీనివాస్, పోతరబోయిన ఐలయ్య, ముప్పు మహేందర్, ఎడవెల్లి సంధ్య, మేకల సమ్మక్క, మంతుర్తి సమ్మయ్య, బరిదుల రాజిరెడ్డి, నాగిళ్ల కృష్ణమూర్తి శర్మ, మండ పోచయ్య, విశాల సహకార సంఘం రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనిలో భాగంగా పలుగు, పార పట్టి పని చేసిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రఘునాథపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి) : జిల్లా పాలనాధికారి. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్జస్వయంగా కూలీలతో కలిసి ఈ కూలీ పని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు.

ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. 143 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. రోజుకు రెండు మీటర్ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్‌కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్‌ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్

రఘునాథపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి) : రఘునాథ పల్లి ఈనెల 27వ తారీకు జనగామ పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి రఘునాథపల్లి మండల కేంద్రంలో వెల్ది మోడల్ స్కూల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లావకుమార్ పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లా విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క అని అన్నారు జనగామ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సమస్యల మీద అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం సైకిల్ యాత్ర జనగామ జిల్లా మొత్తం నిర్వహించి స్థానిక కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహించారు అదేవిధంగా సంక్షేమ హాస్టళ్ల కోసం కేజీబీవీ ల కోసం మోడల్ హాస్టల్ కోసం మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఎన్నో పోరాటాలు నిర్వహించారు అని అన్నారు అదేవిధంగా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక జనగామ డిపో ముందు ధర్నాలు నిర్వహించారని అన్నారు విద్యార్థి సమస్యల మీద ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని అన్నారు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నా మరియు రోడ్లమీద నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందన్నారు అదేవిధంగా భవిష్యత్తు ఉద్యమాల కోసం ఒక కార్యాచరణ ఏర్పరచుకోవడానికి జనగామ జిల్లా మహాసభలు జరుపుకొని కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది కావున విద్యార్థులు మేధావులు ఈ యొక్క మహాసభలకు హాజరువై జయప్రదం చేయాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రఘునాథపల్లి మండల నాయకులు బాసకర్ల మనిత్ రాజ్ ప్రవీణ్. వరుణ్. జంపన్న. రమేష్ తదితరులు పాల్గొన్నారు

బీసీలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మంద ప్రభాకర్ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

మరిపెడ, మార్చి 25 (ప్రజాజ్యోతి) : మరిపెడ మండల కేంద్రం లో బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ కార్యాలయము లో బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు భాషిపంగు మహేందర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన బసపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ " రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల గొంతులను తడిగుడ్డతో కోస్తున్న మనువాద కాంగ్రెస్,భారతీయ జనతా పార్టీలు అని ధ్వజం ఎత్తారు. 56 శాతం ఉన్న బిసి కూలాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు కోసం మేనిఫెస్టో లో ఉచిత వాగ్దానాలు ఇస్తూ సాక్షాత్తు పార్లమెంటు/అసెంబ్లీ లలో మేము హామీలు ఇచ్చి గెలిచినం వాటిని అమలు చేయాలంటే కేంద్రం మీద రాష్ట్రం,రాష్ట్రం మీద కేంద్రం మాటలు దాటవేస్తూ తప్పించుకోవడం ఫ్యాషన్ అయిపోయింది అని దుయ్యబట్టారు. దీనిని గమనించక కాంగ్రెస్ పార్టీ,బిజెపి పార్టీల్లో ఇంకా అమాయక చక్రవర్తుల లాగా ఉంటున్న తమ పిల్లల భవిష్యత్తు ని బంగాళాఖాతంలో కలుపుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనార్టీ అగ్రకులాల పేదల తల్లిదండ్రుల కి సోయి లేకపోవడం తో గొర్రె కసాయి నీనమ్మిన మాదిరిగా బీసీ ప్రధానిప్రధానమంత్రి నని చెప్పి మూడు సార్ల ప్రధానమంత్రి అయ్యి రాజ్యాంగం ని తీసివేయాలి అని నిద్రాహారాలు లేకుండా పని చేస్తున్న నరేంద్ర మోడీ 1989 లాల్ కృష్ణ అద్వానీ,వాజ్ పాయ్ దీక్షలు చేసి మండల్ కమిషన్ కి వ్యతిరేకంగా కమండల్ ఉద్యమం చేసి విపి సింగ్ ప్రధానమంత్రి ప్రభుత్వం ని కూల్చివేసిన ద్రోహులు కాంగ్రెస్ పార్టీ,బిజెపి అనే సంగతి తెలిసిందే అని తెలియ చేసారు. ఇంకనైనా మారి బిసిల పార్టీ అయినా బహుజన్ సమాజ్ పార్టీని 3వ జాతీయ పార్టీ,బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బసపా ను 14 ఏప్రిల్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 13500 గ్రామ పంచాయతీ సర్పంచ్/ వార్డుమెంబర్ స్థానాలను కైవసం చేసుకుంటాం అని బహుజన కూలాల ఐక్యత చాటుతామన్నారు. బెహన్జీ కుమారిమాయావతి నీ ప్రధానమంత్రిగా చేసి తిరిగి భారత రాజ్యాంగం ని పునరుద్ధరణ చేస్తాం మని,150 కోట్ల భారత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దార్ల శివరాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఎల్ విజయ్ కాంత్, అభినాయక్ తేజవత్ జిల్లా ఇంఛార్జి లు,జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, గుగులోత్ నరేష్ నాయక్ మానుకోట అసెంబ్లీ ఇంచార్జీ,జినక సువార్త డోర్నకల్ అసెంబ్లీ మహిళా కన్వీనర్,డోర్నకల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బందెల కిరణ్ కుమార్,జినక క్రిష్ణమూర్తి మరిపెడ మండల అధ్యక్షులు, జీ.మనోజ్ కుమార్ డోర్నకల్ మండల అధ్యక్షులు,మరిపెడ మండల కార్యదర్శి గుగులోత్ మోహన్ నాయక్ లు పాల్గొన్నారు.

హసన్ పర్తిలో జాతీయ రహదారిపై ఇంకా ఎంత మంది బలి కావాలి...?

- యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన

హసన్ పర్తి, మార్చి-25(ప్రజాజ్యోతి) : హసన్ పర్తిలో జాతీయ రహదారి వెడల్పు చేయాలని,రోడ్డు ప్రమాదాలలో మా ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టించుకోదా అని నిరసిస్తూ హసన్ పర్తి గ్రామంలోని జాతీయ రహదారిపై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం హసన్ పర్తి జాతీయ రహదారిపై ప్రాణాలు పోతే పట్టించుకోరా ప్రశ్నిస్తూ ఫ్లెక్సీ తో గ్రామానికి చెందిన యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరి కుమార్ మాట్లాడుతూ... గత కొంతకాలంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల వల్ల అనేకమంది జనాలు మృత్యువాత పడ్డారని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోతున్న స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేక సార్లు రోడ్డు వెడల్పు విషయమై అధికారులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చినా పట్టింపు కరువైందన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయ్యి 10 సంవత్సరాలు దాటినా ఎర్రగట్టు గుట్ట నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డు వెడల్పు వేసి డివైడరు ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు,ఎన్ హెచ్ అధికారులు, ప్రభుత్వం స్పందించి జాతీయ రహదారి వెడల్పు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో... దాడి రాజు యాదవ్,దికొండ బిక్షపతి, ఎస్టి సుధాకర్, నలిగేటి సాంబయ్య, నల్ల కిరణ్, పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ సుమంత్, వేల్పుల సాయి,పెద్దమ్మ క్రాంతి, శ్రీకాంత్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

రంగశాయిపేటలోని సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్‌ను ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ తూర్పు 25 మార్చి ప్రజాజ్యోతి : వరంగల్ పట్టణంలోని రంగశాయిపేట యూపీహెచ్ సి ప్రాంగణంలో గల కేంద్ర ఔషధ గిడ్డంగి (సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్)ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైరుహజరైన సూపర్వైజర్ నాగమణిను, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణి లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి ను కలెక్టర్ చారవాణిలో ఆదేశించారు.కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, యూపీహెచ్ సి.మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- ఐకేపీ జిల్లా నాయకులు దూలిపాల గణేష్ బాబు

మంగపేట, మార్చి 25 ప్రజాజ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని ఐకేపీ జిల్లా నాయ కులు దూలిపాల గణేష్ బాబు అన్నారు. హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద విఓఏఎస్ సిఐటియూ అధ్వర్యంలో తల పెట్టిన ధర్నాకు వెళ్తకుండా పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం సమంజసం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాకు విశ్వాసం ఉందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఐకేపీ ఉద్యోగులకు గౌరవ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వి.వసంత, దూలిపాల గణేష్ బాబు.ఎమ్.రమేష్.డి.ఎల్లయ్య, కల్పన, రాధ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ డ్రైవర్లు సమయపాలన పాటించాలి

- నిర్దేశిత సమయంలోనే లారీలు రోడ్ ఎక్కాలి
- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి బ్యూరో మార్చి 25 (ప్రజా జ్యోతి) : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరియు ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, మరియు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హోల్డింగ్ పాయింట్స్‌లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపిఉంచి, సమయపాలన ప్రకారం నడుచుకోవాలని పేర్కొన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామని ఎస్పీ పేర్కొన్నారు.

సరస్వతీపుత్రుడికి లక్ష్మీ కటాక్షం

- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రు నాయక్ చేతుల మీదుగా లాప్టాప్ బహుకరణ

మరిపెడ, మార్చి 25 (ప్రజా జ్యోతి) : సరస్వతీ పుత్రుడికి ప్రభుత్వ విప్పు, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా రూ 80,000 వేల విలువ గల లాప్టాప్ అందించారు. పూర్తి వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా తానాంచర్ల రెవిన్యూ పరిధిలోని తోప్ల తండా కు చెందిన తేజవత్ నెహ్రూ నాయక్ రెండో కుమారుడైన శ్రీధర్ కుమార్ బీహార్ రాష్ట్రంలోనే పాట్నా జిల్లా కేంద్రంలో ఎన్ఐటి రెండో సంవత్సరం చదువుతున్నాడు. శ్రీధర్ కుమార్ కు గిర

ధనవంతుడైన ప్రతి ముస్లిం జకాత్ ను చెల్లించాలి

మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

భువనగిరి,మార్చ్ 25(ప్రజాజ్యోతి): ధనవంతుడైన ప్రతి ముస్లిం తన సంపాదన నుంచి జకాతు విధిగా, చెల్లించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో,ఫిత్రాలు, జకాత్ ను ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కంటే ముందే,చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.జకాత్ చెల్లించడం వల్ల మన వద్ద ఉన్న ధనం తరిగిపోదని, వృద్ధి చెందుతుందని అల్లాహ్ పై నమ్మకం ఉంచాలని ముస్లిం సోదరులకు సూచించారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు

మునగాల మార్చి 25 ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నేడు సిపిఎం పోరుబాట చలో కలెక్టరేట్ ముందు ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి

శ్రీరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం స్థానిక సిపిఎం పార్టీ సుందరయ్య స్మారక భవనములో చందా చంద్రయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ రైతులకు ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇస్తామని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మాటలు చెప్పటం తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. ఎస్సారెస్పీ కాలువ కింద ఎండిపోయిన పంట పొలాలను పరిశీలన చేసే ప్రయత్నం ఇంతవరకు ప్రభుత్వం చేయలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నాకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మండల కమిటీ సభ్యులు బోళ్ల కృష్ణారెడ్డి, మండవ వెంకటాద్రి, మామిడి గోపయ్య, వీరబోయిన వెంకన్న, ఎర్రవెల్లి ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది

విద్యార్థులు సమయపాలన పాటించాలి. జిల్లా కలెక్టర్ : తేజస్ నంద్ లాల్ పవార్

చిలుకూరు మార్చి 25 (ప్రజా జ్యోతి): జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

పవార్ అన్నారు. మంగళవారం చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటిస్తూ మంచిగా చదువుకోవాలని అన్నారు. మంచి భోజనం పెడుతున్నారా? సబ్జెక్ట్ లు అర్థం అవుతున్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే సత్ప్రవర్తన తో మెలిగి చెడు అలవాట్లకి దూరంగా ఉంటూ ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు. విద్యార్థులతో కలిసి ప్రార్థన లో కలెక్టర్, ఎస్పి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు రాజారావు, కోదండ రామయ్య, వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల ను అమలు చేయాలంటూ సిపిఎం ఆందోళన

దామరచర్ల, మార్చి 25,(ప్రజాజ్యోతి): దామరచర్ల మండ లంలో సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో ప్రజాసమస్య లను పరిష్కరించాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పాల్గొని మాట్లాడు తూ గత వారం రోజుల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరి గిందన్నారు. ఈ సర్వేలో పలు ప్రజా సమస్యలు సిపిఎం పార్టీ గుర్తించడం జరిగిందన్నారు. దానిలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మ భరోసా,ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు,పెన్షన్స్,రైతు రుణమాఫీ రైతు భరోసా ఇంతవరకు కొంతమందికే మాత్రమే వర్తించడం జరిగిందన్నారు.మిగిలిన కొంత మందికి ఇంతవరకు పై పథకాలు ఒకటి కూడా వర్తింప చేయలేదన్నారు. అదేవిధంగా కొన్ని గ్రామాల లో ఉపాధి హామీ పథకం పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదని,కొన్ని చోట్ల కనీస వసతులు కూడా లేకుండా పనులు ప్రారంభించడం జరిగింద న్నారు. అక్కడ పని చేస్తున్న

కూలీలు చాలా ఇబ్బందులుపడుతున్నారన్నారు.ఈ మండలంలో పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించడంలోప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. గురుకులం కస్తూరిబాగాంధీ పాఠశాల లలో నాణ్యమైన విద్య అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు.ఈ ప్రాంతంలో ఒక గ్రామానికి మరొకగ్రామానికి వెళ్లి లింకు రోడ్లను చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని బీటీ రోడ్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య సెంటర్ ను 50 పడకల ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమస్యలన్నీ కూడా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ప్రాంతంలోని ప్రజలను సమీకరించి సమరశీల ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం వాళ్ళ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ జవహర్ లాల్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్,సీనియర్ నాయకులు పాపా నాయక్ దయానంద్, కోటిరెడ్డి, మట్టారెడ్డి,విజయ్, కాంతారావు,దుర్గయ్య, శాంతమ్మ,సుభాని మట్టయ్య,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ నల్ల జెండాతో నిరసన

ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి నశించాలి

నాంపల్లి,మార్చి,25(ప్రజా జ్యోతి): అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000/- ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా ఉపాధ్యక్షురాలు రామావత్ కవిత డిమాండ్ చేశారు.మంగళవారం

నాంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో సోమవారం ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా శాంతియుతంగా ధర్నాకు వెలుతున్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం హైదరాబాద్ కు వెళ్లిన ఆశ వర్కర్లపై మహిళలలు అని చూడకుండా ధర్నాకు పోకుండా అడ్డుకొని వారిపై పోలీసుల దాడిని ఖండిస్తూ నల్ల జెండాతో నిరసన తెలుపడం జరిగింది ఆశ వర్కర్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని విడనాడాలని ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అన్నారు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించిన స్పందించలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాలు జిల్లా కమిటీ సభ్యులు కోరే లలిత, సిర్ర మమత, కవిత, సునీత, యాదమ్మ, నీలిమ, యశోద, లక్ష్మమ్మ, సైదమ్మ, అరుణ, పద్మ ,అండాలు, విజయలక్ష్మి, రజిత,అంజమ్మ, అనిత, ధనలక్ష్మి ,కౌసల్య నాగమణి, రేణుక శంకరమ్మ రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఇందిరా పార్క్ మహాధర్నాకు తరలి వెళ్ళిన జీపి కార్మికులు

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్

నాంపల్లి,మార్చి,25(ప్రజాజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం మంగళవారం ఇందిరా పార్క్ ముందు జరిగే మహాధర్నాకు తరలి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో పరిసరాల శుభ్రం, మురికి కాలువలు తీస్తూ, వెలుగులు పంచుతూ, నీళ్ల సరఫరా చేస్తూ వివిధ పనుల్లో కష్టనష్టాలకు వచ్చి

పనిచేస్తుంటే కనీసం వేతనం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ, కార్యదర్శి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు నాంపల్లి, నరేష్, వెంకటయ్య, గణేష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని కరపత్రలు ఆవిష్కరణ

పాదయాత్రను జయప్రదం చేయాలి: సీపీఎం

భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తులను చేపట్టి రోడ్డు వెడల్పును చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల

27వ తేదీన పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ అన్నారు. పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రోజున మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలంటూ కరపత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై ఇప్పటికే అనేక ప్రమాణాలు జరిగిన ప్రభుత్వ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకునే పరిస్థితితో లేరని ఇప్పటికే మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణం సభ్యులు బుగ్గల లక్ష్మయ్య నాయకులు యాదగిరి డివైఎఫ్ఐ నాయకులు నరేష్ లక్ష్మీపతి నాయకులు రాజు సోమయ్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం

బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల కృష్ణయ్య యాదవ్

కోదాడ టౌన్, మార్చి 25 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మరొకసారి రుజువైందని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల కృష్ణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో బీసీ

సంఘం నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. భారత్ జోడో యాత్ర,ఎన్నికల హామీ లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టడం దానికి ప్రతిపక్షాలు ఆమోదించడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకింగ్ గానే వాడుకొని వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసారని ఈ దేశంలో మెజార్టీ ప్రజలుగా ఉన్న బీసీలను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి బీసీ సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పార్లమెంటులో కూడా అన్ని రాజకీయ పార్టీలు సహకరించి బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలన్నారు. ఈ సమావేశంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసు ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, యాదవ సంఘం నాయకులు చిమాట శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాల పదవ వార్షికోత్సవం వేడుకలు

భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి): మండలంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల పదవ వార్షికోత్సవం వేడుకలు

పాఠశాల కరెస్పాండెంట్ చెరుకు లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్ఈఓ ప్రభాకర్ ఎస్ఐ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన విద్యాను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మిమిక్రి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం చెరుకు లింగస్వామి మాట్లాడుతూ మా పాఠశాలను ఆదరిస్తున తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ ఆదరాభిమానాలు ఇలాగే ఉండాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో ముందుండాలని సూచించారు. అలగే విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కళావతి, ధనలక్ష్మి,కుసుమంజలి, స్పందన, సంతోష, స్వప్న, మేఘమాల, పావని, సంధ్యారాణి, అనురాధ, అచిత, కీర్తన, వెన్నెల, అంజలి, భనుచంద్రిక, ఐశ్వర్య, రమ్య, ఉమ, దీపన తలిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

సేవా గుణంతో వైద్య సేవలు అందించిన డాక్టర్ రామ కృష్ణారెడ్డి

డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి కోదాడకు తీరని లోటు

కోదాడ టౌన్ ,మార్చి 25 (ప్రజా జ్యోతి): పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి కోదాడ ప్రజలకు తీరని లోటు అని పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. మంగళవారం పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి క్లబ్ సభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రామకృష్ణారెడ్డి అప్పుడున్న సదుపాయాలతో వైద్య వృత్తిని డబ్బుతో కాకుండా నామమాత్రపు ఫీజులతో ఎంతోమంది పేదలకు సేవా గుణంతో వైద్య సేవలు అందించి పేదల డాక్టర్ గా పేరు పొందారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ వేనేపల్లి సత్యనారాయణ, క్లబ్ ఈసీ మెంబర్ కారు మంచి సత్యనారాయణ, వారి కుమారుడు శ్రీనివాసరెడ్డి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. క్రింద చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 తో ముగిస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించు కోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వెనుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్,తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో తై బజార్ వేలం

– రూ. 2.80 వేల రూపాయలు ఆఫ్సర్ అలీ దక్కించుకున్నారు

రాజంపేట మార్చి 25 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన తై బజార్ వేలంపాట కార్యక్రమం గ్రామస్తుల ఆసక్తిని రేకెత్తించింది. 2025 సంవత్సరానికి సంబంధించిన ఈ వేలంలో రాజంపేట గ్రామానికి చెందిన ఆఫ్సర్ అలీ రూ. 2,80,000 వేల రూపాయలు లకు తై బజార్‌ను దక్కించుకున్నారు. గత కొన్ని సంవత్సరాల్లో ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ వేలంపాటలో మొత్తం 12 మంది పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య ఆఫ్సర్ అలీ వేలం పాట పాడి విజయం సాధించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రఘురాం, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్,తో పాటు గ్రామానికి చెందిన వివిధ నాయకులు, యువత, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తై బజార్‌ను దక్కించుకున్న ఆఫ్సర్ అలీకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేలం ద్వారా సేకరించిన నిధులు గ్రామ పంచాయతీ అవసరాల కోసం వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేశారని గ్రామస్తులు ప్రశంసించారు. తై బజార్ వేలం రాజంపేటలో ఈ సంవత్సరం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మాజీ ఎమ్మెల్యే జన్మదినం పురస్కరించుకొని

కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు

– ఆలయ మాజీ చైర్మన్ గంజి సతీష్

రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి కాంసెన్సీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదినం సందర్భంగా ఈసన్నపల్లి, రామారెడ్డి లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయములో ప్రత్యేక పూజలు చేసిన కాలభైరవ ఆలయ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా ఆర్యవైశ్య సత్రం చైర్మన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆర్యవైశ్య రాజకీయ విభాగం అధ్యక్షుడు పడిగెల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కామారెడ్డి బిఆర్ఎస్ పార్టీ యూత్ సెక్రెటరీ కిరణ్ కుమార్ రెడ్డి,పాల్గొనడం జరిగినది.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేసింది

- 30% రైతులకు మాత్రమే రుణమాఫీ
- రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అందరికీ అందరి రైతు భరోసా
- ఖరీఫ్‌లో ఎగ్గొట్టి నా, రబీలోనైనా రైతు భరోసా..?
- ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు

రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి) రుణమాఫీ చేసింది 30 శాతమే రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో సహకార సంఘాలలో రుణమాఫీ చేసింది 30 శాతం మాత్రమేనని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి బిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పడిగల రాజేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో ఆయా గ్రామాల రైతులు ఆయనను కలిసి తమకు రుణమాఫీ కాలేదని కనీసం రైతు భరోసా కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదాశివ నగర్ సింగిల్ విండోలో సుమారు 1000 మందికి రుణమాఫీ కావలసి ఉండగా 257 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని రైతులకు వివరించారు. అలాగే పద్మాజివాడి సింగిల్ విండోలో 911 మందికి రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 277 మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. అలాగే ఉత్తనూర్ సొసైటీలో 1420 మందికి రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 555 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వివరించారు. ఎంతో మంది నిరుపేద రైతులు ఇంకా రుణమాఫీ చేస్తారని ఆశగా ప్రభుత్వం వైపు ఎదురుచూస్తుండగా వ్యవసాయ శాఖ మంత్రి శాసనసభలో ఇక రుణమాఫీ చేయమని పేర్కొనడం ఎంత వరకు సమంజసంమన్నారు. 2 లక్షల లోపు గా ఉన్న రైతులు కూడా ఎంతోమంది ఉన్నారని రెండు లక్షల పైన ఉన్న వారికి ఆ డబ్బు కడితే రుణమాఫీ వర్తిస్తుందని మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఎంతో మంది రైతులు అప్పులు తెచ్చి రెండు లక్షల పైనున్న అప్పులు చెల్లించారని వారికి రుణమాఫీ చేయమని చెప్పడం రైతులను నమ్మించి గొంతు కోయడం కాదని ప్రశ్నించారు. అంతే కాకుండా రెండు లక్షల లోపు గా ఉన్న వారికి కూడా రుణమాఫీ రాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం జాబితా తెప్పించుకొని వారికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వానికి చేత కాకపోతే తామే ఆ జాబితాను ప్రభుత్వానికి పంపించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాగే వానకాలం రైతు భరోసా ఎగా కొట్టిన ప్రభుత్వం కనీసం రబ్బీలోనైనా కొందరికి రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు. అలాగే నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టిన ప్రాణహిత చేవెళ్లకు నిధులు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల పనులు చేపట్టడానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో రైతులు పద్మ జి వాడి, లింగం పేట్, వజ్జేపల్లి మల్లయ్య, మల్లుపేట హనుమాన్లు, పొన్న గోవర్ధన్, మాజీ సర్పంచ్ రమేష్, పద్మజివాడి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

– టిఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్,నీట్ ఎంట్రెన్స్ విజేతలకు బహుమతుల ప్రదానం

– టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 25. తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ మరియు విఆర్ కె అకాడమీ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నీట్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టి ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటిని సాధించుకోవడానికి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.నిరాశ దరిచేరకూడదని కష్టపడితే ఎంతటి విజయమైన దక్కుతుందని అన్నారు.ప్రస్తుతం అన్ని రంగాల్లో పోటీ పెరిగిపోయిందని ఆ పోటీలో నిలబడాలంటే సరియైన శిక్షణ అవసరమని సూచించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ జైపాల్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి సహకరించామని అన్నారు.విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంస పత్రాలతో అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విఆర్ కె అకాడమి ప్రోగ్రాం ఇన్చార్జి జలిగామ శ్రీకాంత్, సమన్వయ కర్త నవీన్, ఎస్ఆర్ కె ప్రిన్సిపాల్ దత్తాద్రి, జూనియర్ ప్రిన్సిపాల్ నరేష్ అధ్యాపక బృందం శంకర్, మల్లేష్, ధర్మపురి, శేఖర్,రంగనాయకులు, మహేష్, మహేందర్, మధు, నవీన్‌లు పాల్గొనడం జరిగింది.

మాజీ ఎమ్మెల్యే జన్మదినం

సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్

– పాల మల్లేష్

రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి) మాజీ శాసనసభ్యులు ఎల్లారెడ్డి జాజల సురేందర్సన్న జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలను నాటడం జరిగింది.రాష్ట్రాన్ని దేశంతో పాటూ సమస్త భౌగోళాన్ని నివాసయోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమంలోని గొల్లపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామరెడ్డి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రీన్ చాలెంజ్ మండల ఇంచార్జ్ పాల మల్లేశ్, మర్రి భూమయ్య, జీర్ల ఎల్లయ్య,కందరి రాజయ్య, వజ్జపల్లి లింగం, మస్కాట్ మల్లేష్, మస్కట్ నారాయణ, మర్రి ప్రభాకర్, మర్రి అంజయ్య, కె.నరేష్.రెడ్డి, భీరయ్య, పెద్ద మల్లేశ్, పాల భీరయ్య, జీర్ల సాయి, గొల్ల నవీన్, శాల పెద్ద రాజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేశారు.అని గ్రీన్ ఇండియా చాలెంజ్ ఇంచార్జ్ పాల మల్లేష్ తెలిపారు.

భూంకాల్ తిరుగుబాటు యోధుడు గుండాధుర్

– మార్చి 26 గుండా ధుర్ వర్ధంతి – గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసి సామాజిక రచయిత



రామారెడ్డి మార్చ్ 25 (ప్రజా జ్యోతి) డెబ్బై ఐదు వసంతాల స్వాతంత్రోత్సవాలు ముగిసిన వేళ మరుగున పడిన సమరయోధులను మననం చేసుకోవడం భారతీయుల కర్తవ్యం. ఆ కోవలో భూంకాల్ తిరుగుబాటు నాయకుడు గుండాధుర్ ప్రముఖుడు. స్వాతంత్ర్యోద్యమ ప్రభావానికి ముందే గ్రామీణ ప్రాంతాలలో ఆంగ్లేయుల పాలన పట్ల వ్యతిరేకత నెలకొంది. ఈ క్రమములో ఆదివాసీల పోరాటానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది ఛత్తీస్ ఘఢ్ లోని బస్తర్ ప్రాంతం. బ్రిటిష్ వారి మర ఫిరంగులు, తుపాకీ తూటాల ముందు ఆదివాసీల విల్లులు సరిపోకపోయినా మొక్కవోని ఆత్మ స్థయిర్యంలో వారు బ్రిటిష్ అధికారులను నిలువరించారు. అలాంటి వారిలో ముఖ్య విప్లవకారుడు గుండా ధుర్. బ్రిటీష్ పెత్తనాలను ప్రతిఘటించి పోరాడుతూ వేల మంది గిరిజనులు అమరులయినారు.వందల మందిని రాజద్రోహం పేరుతో జీవిత ఖైదీలుగా జైలు పాలయ్యారు. కిక్కిరిసిన జైలులో స్థలం సరిపోక కొరడా దెబ్బలు కూడా తిన్నారు. అంతటి తిరుగుబాటుకు బస్తర్ జిల్లా నేతనార్ గ్రామానికి చెందిన గుండాధుర్ నాయకత్వం వహించారు. బస్తర్ లోని కంగేర్ ఫారెస్ట్ దుర్వాస్ ఆయన తిరుగుబాటు స్థావరం. దుర్వ తెగ ఆదివాసీల ఆరాధ్య నాయకుడైన షహీద్ గుండా ధుర్ 1910లో బస్తర్ స్థానిక రాజు, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన తిరుగుబాటుకు దారులు వేశారు.

అణచివేతను తట్టుకోలేక....!

గిరిజనుల మీద తెల్లదొరలు సాగిస్తున్న అణచివేతనే వారిని ఉద్యమం వైపు మళ్లించింది. దీనినే మొదటి స్వాతంత్ర్య సంగ్రామం అంటారు. 'ది భూంకాల్ మూవ్మెంట్' గా పిలుచుకుంటారు. ఈ ఉద్యమంలో తిరుగుబాటు సందేశాలను వ్యాప్తి చేయడానికి 'లాల్ మిర్చ్ – 'ఆమ్ కీ చట్నీ' అనే నినాదాన్ని వాడుకున్నారు. దీనిని 'దారా–మిరి' అని పిలుచుకునేవారు. గుండాధుర్ గురించి ఇప్పటికీ పురాణ గాథలు ఉన్నాయి. అతను అద్భుత మహిమా శక్తులను కలిగి ఉన్నాడని, వాటితోనే బ్రిటిష్ వారి మీదకు నీటి బుల్లెట్లను తయారు చేసేవాడని నమ్ముతారు. 'సూపర్ హీరో' చిత్రంతో ఈ గిరిజన దేశభక్తుడు 'రాబిన్ హుడ్ ఆఫ్ బస్తర్' అయిపోయాడు. భూంకాల్ తిరుగుబాటును తొమ్మిదిసార్లు అణచివేయడంతో గిరిజనులు అసంతృప్తితో ఉన్నారు. 1891లో బ్రిటిష్ ప్రభుత్వం బస్తర్ ను స్వాధీన పరచుకుంది. రాజు రుద్ర ప్రతాప్ దేవ్ మామ లాల్ కళేంద్ర సింగ్ను దివాన్ పదవి నుండి తొలగించింది. పాండా బైజ్నాథ్ ను పరిపాలకుడుగా నియమించింది. ఇది గిరిజనులకు ఆగ్రహం తెప్పించింది. జగదల్పూర్ అభివృద్ధి సమయంలో గిరిజనులను బ్రిటిష్ వారు అణిచివేసారు. నిర్బంధ విద్య పేరుతో గిరిజన పిల్లలను బలవంతంగా పాఠశాలకు తెచ్చారు. సురక్షిత అడవి, ఆదివాసీలకు స్వంత భూమి లేకుండా చేశారు. గిరిజనులను క్రూరంగా కొట్టి జైలులోకి నెట్టి వేయడం వంటి చర్యలకు ఉపక్రమించారు. జల్ – జంగల్ – జమీన్ నుంచి దూరం చేశారు. అదే వారిని రెచ్చగొట్టింది.

దేవదూతతో సమానంగా..!

ఈ ఘటనకు వ్యతిరేకంగా లాల్ దైనిక్ భాస్కర్, కళేంద్రసింగ్, మరియా, ధుర్వ తెగలను ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం చేశారు. దీని నాయకత్వాన్ని మరియా తెగ పెద్ద బిర్సిన్ బేదర్ గుండా ధుర్ కు అప్పగించాడు. ఈ తిరుగుబాటే భూంకాల్ ఉద్యమంగా ప్రసిద్ధి చెందింది. గుండా ధుర్ మామిడి కొమ్మకు ఎర్ర మిరపకాయలు కట్టి దార – మిరి తయారు చేశాడు. దీంతో పాటు అతడి బాకు బస్తర్ అంతటా తిప్పబడింది. ఆయన ఎక్కడికి వెళ్లినా మద్దతుగా జనం గుమిగూడేవారు. దేవదూత రాకలాగా స్వాగతం పలికేవారు. అలసిపోని అతని ధైర్య సాహసాలు నలుదిశలా వ్యాపించాయి. బ్రిటిషువారు తుపాకీతో కాల్చినప్పుడు తన అద్భుత శక్తులతో బుల్లెట్ వాటర్ తో ఎదుర్కొంటాడు. 1910 ఫిబ్రవరి 2న ప్రారంభమైన తిరుగుబాటు కేవలం 8రోజులలోనే ఉధృతంగా మారింది. దీంతో రాజు సెంట్రల్ ప్రావిన్సెస్ కమిషనరు కు టెలిగ్రామ్ పంపి తక్షణ సహాయం కోరారు. వెంటనే అక్కడ నుంచి సెంట్రల్ ప్రావిన్స్ లకు చెందిన 200 మంది సైనికులు, మద్రాసు ప్రెసిడెన్సీకి చెందిన 150 మంది సైనికులు, పంజాబ్ బెటాలియన్ కు చెందిన 170 మంది సైనికులను పంపించారు. 75 రోజుల పాటు తిరుగుబాటుదారులు, సాధారణ గిరిజనులు విధ్వంసం సృష్టించారు. సంప్రదాయ బాణాలు ప్రయోగించారు. గూండా ధుర్ అదృశ్యమయ్యాడు. చివరకు ఈ యుద్ధం 1910 మార్చి 26న ఇంద్రావతి నదిపై ఖడగ్ ఘాట్ వద్ద ముగిసింది. కొందరు గిరిజనులతో పాటు గుండాధుర్ ప్రాణాలు కోల్పోయారు. 1912లో మళ్లీ భూపోరాటం జరిగినట్లు కొందరి వాదన. చరిత్రలో మాంత్రం భూంకాల్ తిరుగుబాటు సుస్థిర స్థానం నిలబెట్టుకుంది.

దేశాయిపేట్ సహకార సంఘం

ఉపాధ్యక్షుడు అంబర్ సింగ్ గుండెపోటుతో మృతి!

(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చ్ 25. బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ సహకార సంఘం ఉపాధ్యక్షుడు కేతావత్ అంబర్ సింగ్ రాథోడ్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. సొసైటీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్

(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చ్ 25. బాన్సువాడ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో మంగళవారం సూపరిటెండెంట్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృత, జ్యోతి, నవ్య, సిబ్బంది చంద్రశేఖర్, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మజీద్ లఅభివృద్ధికి కృషి చేస్తా

–మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కలిమెద్దీన్

తోగుట మార్చ్ 25 (ప్రజా జ్యోతి): మైనార్టీల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కల్లి మెద్దీన్ అన్నారు. మంగళవారం రోజున మండల పరిధిలోని తుక్కాపూర్ మజీద్ లో తర్కకాశి సంఘం నాయకుల తో సమావేశమై వారి

సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భగా మజీద్ కి గెట్ ఫ్యాన్ లు లేకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. చెప్పగానే ఆయన వెంటనే మజీద్ కు గేటు 4 ఫ్యాన్ లను అందజేస్తామన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. అనంతరం మైనార్టీ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో. నాయకులు అమీర్. బాబా.మెద్దీన్. మస్తాన్. తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన తాజా మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి

తోగుట మార్చ్25 (ప్రజా జ్యోతి) : మండలం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎండీ ఖాసిం అనారోగ్యంతో మృతి చెందిన ఈ విషయం తెలుసుకొని వేల్పుల స్వామి ఆ బాధిత

కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీ ఖాసిం మృతి చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ఎస్ గ్రామ యువ నాయకులు భీంరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుర్ర ఎల్లా గౌడ్ గజ్వేల్ కిషన్ ఎం డి గౌస్ పాషా జహంగీర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు

మృతురావలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రజక సంఘం నాయకులు

జగదేవపూర్,మార్చి25(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో రాచమల్ల యాదమ్మ (80) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించిన మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల

ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి వడ్లకొండ శ్రీనివాస్ రాచమల్ల సీతారాములు రాచమల్ల శ్రీనివాస్ పరదేశి బిక్షపతి రాచమల్ల నర్సింలు రాచమల్ల సత్తయ్య రాచమల్ల కనకయ్య రాచమల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రధానిగా మోదీ విఫలం

సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్

రాయపోల్ మార్చి 25 ప్రజా జ్యోతి:
దేశంలో నెలకొన్న నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై నిరసిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు దుబ్బాక నియోకవర్గం నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లి ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సంధర్భంగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ మాట్లాడుతూ నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉద్యోగ కల్పనలో భాజపా ప్రభుత్వం విఫలమైందని భవిష్యత్తులో నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మోడీ నియంతృత్వ ధోరణిని వీడి ఉద్యోగ కల్పన కోసం కృషి చేయాలన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ ప్రకటించింది డాంబికమేనని ఎద్దేవా చేశారు. విదేశీ పరిశ్రమలను రప్పించి యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించటంలో కేంద్రానికి విధానమే లేదన్నారు.మోదీ అసమర్థ నిర్ణయాలు, ఆర్థిక విధానాలతో కొత్త ఉద్యోగాలు రాలేదని, ఉన్న ఉపాధి అవకాశాలకూ ఆయన గండి కొట్టారని మండిపడ్డారు.ఒక వైపు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా,మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అందినకాడికి అమ్ముతూ లక్షల ఉద్యోగాలను రద్దు చేస్తున్నారని విమర్శించారు.

అగ్రకులాల పేదలకు రాజీవ్ వికాస పథకం అందించడంపై హర్షం

చేర్యాల (కొమురవెల్లి) ప్రజాజ్యోతి:
రాజీవ్ వికాస పథకంను అర్హులైన అగ్రకులాల పేద

యువకులకు అందించడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయంపై ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మంకాల నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కొమురవెల్లిలో మల్లికార్జున స్వామికి పూజలు చేసి అనంతరం ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.
ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ వికాస పథకంకు అర్హులైన అగ్రకులాల పేదల కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయం చేయనుందని, ఈ పథకంకు మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించారని, ఈ పథకం కింద అగ్ర కులాల పేద యువకులు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధిచేకురుతుందని ఇటీవలే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారని అన్నారు. తాజాగా ఈ పథకంలోని అగ్రకులాల్లోనే పేదలకు కూడా ఈ ప్రభుత్వం అవకాశం కల్పించడం, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఈబీసీ యూనిట్లను నిర్ణయించడం, ఈబీసీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించనుండంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన యువ వికాస పథకంలో అగ్రవర్ణ పేదలకు కూడా అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, ఈబీసీలకు యువకులకు ఈ పథకం అందేలా కృషి చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తకు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర తాజా, మాజీ అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

చేర్యాల ప్రజాజ్యోతి :
గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. సిపిఐ 100 వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల

పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాది ఖానా ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు సిపిఐ ఆవిర్భావమై వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా సిపిఐ పార్టీ నిరంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల ఆశయాల సాధనకు పోరాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ వంద 100 సంవత్సరాల పోరాటాలు త్యాగాలు కలిగిన గొప్ప చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు.
నిరంతరం ప్రజల పక్షాన ప్రజల కోసం నిలబడి, పోరాడేది ఒక్క ఎర్ర జెండా మాత్రమేనన్నారు. అనేక పార్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయినట్టు చరిత్ర చెబుతుంది భారత కమ్యూనిస్టు పార్టీ నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఒకే ఒక్క పార్టీ కమ్యూనిస్టు సిపిఐ మాత్రమేని, ఈ ప్రపంచంలో సూర్య ,చంద్రాదులు ఉన్నంతవరకు ఎర్రజెండా ప్రజల కోసం జీవిస్తూ ఉంటుంది.
జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిందన్నారు. హైదరాబాద్ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన వెట్టి చాకిరిని రూపుమాపి దున్నేవాడికే భూమి కావాలని జరిగిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు పంచిన పోరాట ఘట్టం చరిత్రలో నిలిచిందన్నారు. పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, గృహహింస చట్టం, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక చుట్టాలు సిపిఐ సహకారంతో నే జరిగాయని గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉ ందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా పేద, కార్మిక, రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులను సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్ధన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, గూడ పద్మ, రామగల్ల నరేష్, పిల్లి రజిని, పొన్నబోయిన మమత, ఉ డుత సత్యనారాయణ, పొన్నబోయిన మహేందర్, శివలింగు కృష్ణ, కత్తుల భాస్కర్ రెడ్డి, గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, కేశిరెడ్డి బాల్రెడ్డి, కొమ్ముల భాస్కర్, గజబింకర్ బన్సిలాల్, స్వర్గం రాజేశం, బూరుగు సత్తయ్య, నంగి కనకయ్య, వలబోజు నరసింహాచారి, శెట్టే శ్రీకాంత్, కడారి కనకయ్య, ఎర్ర అశోక్, కోయినేని వినయ్ కుమార్, చేర్యాల స్వామిదాసు, మిట్టపల్లి సుధాకర్,గజ్జల సురేందర్, మల్లం అంజయ్య, వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్ ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/–లు ఫిక్సిడ్ వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలి
సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్

జహీరాబాద్, మార్చ్ 25(ప్రజా జ్యోతి న్యూస్):
అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18000/– ఫిక్స్డ్ వెతనం నిర్ణయించాలని అర్హులైన వారికి ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమ వారం ఛలో హైదరాబాద్ లో ప్రభుత్వ నిర్బంధం, అరెస్ట్ లకు నిరసనగా ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు రోడ్ పై రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెరుగుతున్న ధరలకు అను గుణంగా జీతాలు పెంచాలని, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని, ఉద్యమా లను అరెస్టులు, కేసులతో పరిష్కారం చేద్దామని చూడటం అవివేక మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నందమ్మ, శ్యామల, శోభ, కవిత

తదితరులున్నారు.

ఉపాధి హామీ కూలి మృతి

కుప్పానగర్ గ్రామానికి చెందిన చాంద్ బి

జహీరాబాద్, మార్చ్ 25(ప్రజా జ్యోతి న్యూస్)
జాతీయ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో కూలి మృతి చెందిన సంఘటన ఝరాసంగం మండలంలో చోటుచేసు కొన్నది.ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామానికి చెందిన చాంద్ బి ఉపాధి హామీ పని ముగించు కొని తిరిగి ఇంటికి



వస్తుండగా మార్గ మధ్యలో కుప్పకూలి పడిపోయి అక్కడి కక్కడే మరణించింది. తోటి కూలీలు ఆమె మరణ వార్తను మండల అభివృద్ధి అధికారి సుధాకర్, ఏపీఓ రాజకుమార్ పంచాయతీ కార్యదర్శి స్వప్నకు సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర దృక్పంతిని వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ వసంత్ మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు. మరణించిన చాంద్ బి కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

రాయపోల్ మార్చి 25 ప్రజా జ్యోతి.
రాయపోల్ మండల పరిధిలోని వీరానగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సిందం భక్కయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగడా సానుభూతి తెలిపారు వారి అత్మకు శాంతి కలగలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి

అన్నారు. ఈ సందర్భంగా ఉప్పరి స్వామి మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి, ఉపాధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, సినియర్ నాయకులు సాకలి మహిపాల్, సాకలి బాలింగం, గట్ల మహిపాల్, మృతుని కుటుంబానికి ఆర్థిక సహయం అందజేశారు. ఈ కర్యక్రమంలో గుర్రాల నాగరాజు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరెంజ్ ట్రావెల్ బస్సు ఢీకొని మహిళా మృతి

-పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

వెల్దుర్తి–మాసాయిపేట్ (ప్రజా జ్యోతి) మార్చ్ 25:
ఆరెంజ్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన మాసాయిపేట్ మండలం స్టేషన్ మాసాయిపేట్ గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి పై చోటు చేసుకుంది.మృతురాలు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి

మండలం కొట్టాల గ్రామానికి చెందిన సాయవ్వ(45) గా గుర్తింపు. మృతురాలు మాసాయిపేట్ స్టేషన్లో రైలు దిగి 44వ జాతీయ రహదారిపై ఉ దయం ఏడు గంటలకు నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో, కామారెడ్డి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు మహిళను ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను చేగుంట పోలీస్ స్టేషన్ కు తరితలించారు. చేగుంట పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సినీ నిర్మాత వెంకట మురళీ కృష్ణ పై పీడి యాక్ట్ పెట్టాలి

సంగారెడ్డి జిల్లాపుల్కల్ మండల్ మార్చ్ 25 ప్రజాజ్యోతి
జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య, వారి కుమారుడు క్రాంతి, వారి సోదరులు బాలయ్య పై హత్యాయత్నం చేసిన సినీ నిర్మాత వెంకట మురళీకృష్ణ పై పీడి యాక్ట్ కేసును నమోదు చేసి వారిని వెంటనే

అరెస్టు చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే వారిని రిమాండ్ చేయాలని మంగళవారం నాడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారికి గారికి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ దుర్గాప్రసాద్, తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బీరయ్య యాదవ్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, దళిత గిరిజన చిత్తరి అనంతయ్య, మల్లేశం, పోతురాజు పవన్, జల్లా సురేష్, శ్రీనివాస్ నాయక్,గోపాల్ నాయక్, సుభాష్, న్యాయాధి సురేష్, లతో కలిసి బాధితుడు పల్లె సంజీవయ్య గారితో కలసి మెమోరండం ఇవ్వడం జరిగింది.

తక్షణమే రోడ్డు నిర్మించాలని వెల్దుర్తి నుండి మెదక్ వరకు పాదయాత్ర

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 25:
వెల్దుర్తి నుండి మెదక్ వెళ్లే ప్రధాన రహదారి డబల్ రోడ్డు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం వెల్దుర్తి నుండి మెదక్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై సిపిఎం నాయకులు మరియు గ్రామ

ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సిపిఎం మండల కార్యదర్శి గౌరీ మాట్లాడుతూ వెల్దుర్తి మండల కేంద్రం నుండి మెదక్ కు స్కూల్ బస్సులు, చాలా మంది విద్యార్థులు, వ్యాపారులు, ఆటోలు,ప్రయాణికులు, ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు, ఈ గుంతల మయమైన రోడ్డు నుండి ప్రయాణం చేస్తూ ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ రోడ్డు పై ప్రయాణం రాత్రి, పగలు తేడా లేకుండా వాహనదారులు జాగ్రతగా వెళ్లాల్సి ఉందని,అంతేకాకుండా, అంతేకాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని మండల నాయకులు గౌరీ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ రోడ్డును డబల్ రోడ్డు గా మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి నరసమ్మ, కార్యదర్శులు మహేందర్, రెడ్డి నాగరాజు మరియు తాపీ హమాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి కాళీమాత ఆలయానికి హైడ్రా నోటీసులు

- రాష్ట్ర ప్రభుత్వానికి హైడ్రా అధికారులకు హెచ్చరికలు జారీ చేసిన రవికుమార్ యాదవ్
- 400 ఏండ్ల చరిత్ర ఉన్న కాళీ మాత ఆలయం

శేరిలింగంపల్లి, మార్చ్ 25 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్,నానక్ రామ్ గూడ 400 ఏండ్ల చరిత్ర ఉన్న కాళికామాత దేవాలయానికి హైడ్రాధికారులు నోటీసులు ఇచ్చారు.

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా, ఆలయ భూములను అమ్ముకోవాలని వ్యవహరిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి,హైడ్రాధికారులకు హెచ్చరికలు జారీ చేసినః రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్.ఈ రాష్ట్ర ప్రభుత్వం కన్ను గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజల మీద అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే దేవాలయ భూములపై పడి సొమ్ము చేసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తుంది ఎట్టి పరిస్థితుల్లో అమ్మవారి పూజలకు అగాతం కలవకుండా కాపాడుకుంటాం– ఇచ్చిన నోటీసులను వెంటనే హైడ్రా అధికారులు వెనక్కి తీసుకోవాలిః– లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం నానక్ రామ్ గూడ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి భక్తిశ్రద్ధలతో కొలిచే కాళికామాత అమ్మవారి ఆస్తులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలను, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 400 వందల చరిత్ర ఉన్న ఆలయ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని సుప్రీంకోర్టు, హైకోర్టు, పరిధిలో ఈ ఆలయ భూములకు హైడ్రాధికారులు అత్యుత్సాహంతో నోటిసులిచ్చి స్థానిక ప్రజలను, అమ్మవారి దర్శనానికి వెళుతున్న భక్తులను ఇబ్బంది పెడుతున్నారు అన్న విషయం తెలుసుకుని అమ్మవారిని మంగళవారం స్థానిక నాయకులతో దర్శించుకుని స్థానిలకు ధైర్యం కల్పిస్తూ, ఆలయాల జోలికొస్తే హైడ్రా అయినా, ప్రభుత్వం అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరిస్తూ ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ అధిష్టానంతో చర్చించి పెద్ద ఎత్తున ఆలయ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని హైడ్రా ధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు దర్శన్ సింగ్, కైలాస్ సింగ్, శివ సింగ్,కన్నయ్య లాల్, భారతీయ జనతా పార్టీ నాయకులు రాధాకృష్ణ యాదవ్,ఎల్లేష్ తిరుపతి, వరలక్ష్మి, కవిత, కిషన్ ,గోపాల్, సంకేశ్, బాలాజీ, మహేందర్, సుమన్, శూలాల్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఈ ఐపీఎల్ ఎంఎస్ ధోనీ అజేయమైన పరంపరను మెన్ ఆఫ్ ప్లాటినంతో జరుపుకోండి

శేరిలింగంపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి): ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభమైంది.క్రికెటర్లు మైదానంలో సందడి చేస్తుండగా.. అభిమానులు గ్యాలరీలోనూ, టీవీల ముందు సందడి చేస్తున్నారు. ఇది జస్ట్ ఒక గేమ్ మాత్రమే కాదు,అంతకు మించి అని చెప్పవచ్చు. అందుకే అభిమానులకు ఇది ఒక పండగని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇంకా చెప్పాలంటే ఎంఎస్ దోనీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఇది నమ్మకంతో,సహనంతో, చిరస్మరణీయమైన క్షణాలతో నిర్మితమైన అనుబంధం. ఈ సీజన్‌లో మెన్ ఆఫ్ ప్లాటినం – ఎంఎస్ దోనీ సిగ్నేచర్ ఎడిషన్ ధరించండి. చరిత్రలో అత్యుత్తమంగా నిలిచే, ధృడత్వానికి ప్రతీకగా నిలిచే అరుదైన ప్లాటినంతో రూపొందించబడ్డాయి.ఈ ఆభరణాలు కేవలం అలంకరణకు మాత్రమే కావు, అవి దోనీ పట్ల మీ నిబద్ధతకు ప్రతీక.అయన అసమానమైన వారసత్వాన్ని ఘనంగా పాటించే ఓ వినూత్న మార్గం. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో ఈ ప్రత్యేక ఆభరణాలు రూపొందాయి. బ్రేస్‌లెట్, చైన్, రింగ్.. వీటి ప్రతి డిజైన్‌లోనూ చక్కటి శైలి ఉట్టిపడుతుంది.ఈ ఐపీఎల్ సీజన్‌లో మీ గేమ్–డే లుక్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లండి. ప్లాటినం ఆభరణాలతో ధోని లెజెండరీ స్పిరిట్‌ను ప్రతిఫలింపజేసే అద్భుతమైన స్టైల్ తో ఉండండి. ఈ సందర్భంగా క్రికెటర్ ఎంఎస్ దోనీ అభిప్రాయం ఆయన మాటల్లోనే.. నా క్రికెట్ ప్రయాణంలో ప్రతి సవాలు నుంచి,విజయం నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను, ఇవన్నీ నన్ను తీర్చిదిద్దాయి. అవి నాకు జీవితంలోనూ,మైదానంలోనూ మార్గదర్శకంగా నిలిచాయి.ప్లాటినం అరుదైనది, బలమైనది, శాశ్వతమైనది. సవాళ్లను అధిగమించడానికి అవసరమైన మానసిక స్థైర్యానికి ఇది ప్రతీక.నాకు ప్లాటినం ఆభరణాలు ధరించడం అంటే ఆత్మస్థైర్యానికి గుర్తుగా భావించడమే. అందుకే 'మెన్ ఆఫ్ ప్లాటినం'తో నా ఈ సహకారం ప్రత్యేకమైనది. ఈ కలెక్షన్‌లోని ప్రతిది కూడా తాత్కాలిక ఫ్యాషన్ ట్రెండ్‌కు పరిమితం కాకుండా,దీర్ఘకాలికతకు ప్రతీకగా, పట్టుదల, వ్యక్తిత్వ ప్రకటన, ముందుకు సాగే ధృక్పథానికి సంకేతంగా నిలుస్తుందని' తెలిపారు. స్టేడియంలో అభిమానంగా ఉన్నా,లాంజ్‌లో మ్యాచ్‌ను ఆస్వాదిస్తున్నా, ప్రత్యేక స్క్రీనింగ్‌కు ఆతిథ్యం ఇస్తున్నా మీ గేమ్–డే లుక్‌కు ప్రాముఖ్యత ఉంటుంది.ధైర్యం, స్టైల్, అచంచలమైన విజయ స్ఫూర్తిని ప్రతిబింబించే ప్లాటినం ఆభరణాలతో మీ రూపాన్ని మరింత విశిష్టంగా మార్చుకోండి.ప్లాటినం మొమెంటమ్ బ్రాస్‌లెట్.. ఈ బ్రాస్‌లెట్ ముందు భాగంలో బెవెల్డ్ ట్రయాంగిల్స్ గ్లోస్, మ్యాట్ సమ్మిళితంతో రూపొందించబడ్డాయి.ఇవి జీవితంలోని ఒడిదుడుకులను విలువలతో అధిగమించే శక్తికి ప్రతీక.వెనుక భాగంలో ఎమ్ఎస్ ధోనీ సంతకం ప్రత్యేకంగా కేంద్ర భాగంలో పొందుపరచబడింది. ధోనీ లాంటి లెజెండ్‌కు స్ఫూర్తినిచ్చే స్థిరమైన మెటల్ – ప్లాటినంతో రూపొందించబడిన ఈ బ్రాస్‌లెట్ జీవిత సవాళ్లను ఓర్పుతో ఎదుర్కొని, నిజమైన మహోన్నతతను తమలో కలిగి ఉన్న వారికి ఇది అంకితం.ప్లాటినం బోల్డ్ లింక్స్ బ్రాస్‌లెట్.. శక్తివంతమైన ఇంటర్‌లాకింగ్ ప్లాటినం లింకులు కలిగి ఉన్న ఈ బ్రాస్‌లెట్ పట్టుదలకు ప్రతీక. 95 శాతం శుద్ధమైన ప్లాటినంతో తయారు చేయబడిన ఈ బ్రాస్‌లెట్ కాలానుగుణంగా తన అందాన్ని కోల్పోకుండా అరుదైన విలువను కలిగి ఉంటుంది. ఇందులో గట్టి క్లాస్‌ప్ కలిగి ఉండగా, ఎమ్ఎస్ ధోనీ సంతకం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ధోనీ దృఢ సంకల్పం, బలాన్ని ప్రతిబింబించే ఈ బ్రాస్‌లెట్, ఇవే విలువలను గౌరవించే పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది.

ప్రత్యేక గిరిజన పంచాయతీతో సర్పంచ్ పదవి

- బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు
- జీవనోపాధి కోసం ట్రాలీ ఆటో డ్రైవర్‌గా మాజీ సర్పంచ్
- రూ.6 లక్షలకు పైగా బిల్లులు పెండింగ్‌లో

తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం గిరిజన తండా లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం అనుబంధ గ్రామాలుగా ఉన్న గిరిజన తండా లను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. దీంతో గిరిజనులకు సర్పంచ్ పదవికి పోటీ చేయాల్సి వచ్చింది. ఆటో నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్న దశరథు అనే యువకుడు కొత్తగా ఏర్పడిన పంచాయతీకి జరిగిన సర్పంచు ఎన్నికలలో పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందాడు అప్పటినుండి మొదలైంది అసలు కార్యక్రమం ఏ పని చేయాలన్న డబ్బుతో ముడి పెట్టుకోవడంతో అప్పులు చేయడం మొదలుపెట్టాడు ఆ యువకుడు ప్రస్తుతం మాజీ సర్పంచ్ దశరథ్. ఐదేళ్లపాటు సర్పంచ్ పదవిలో కొనసాగిన యువకుడు దశరథ్ ప్రభుత్వం ద్వారా సరిపడ నిధులు రాకపోవ డంతో అర కొర నిధులతో అభివృద్ధి పనులు చేశాడు. చేసిన పను లకు సంబందిత అధికారులు బిల్లులు చేయకపోగా రోజు రోజుకు అప్పుల బాధలు పెరిగిపోయి కష్టాల ఊబిలోకి ఇరుక్కుపోయాడు. ప్రస్తుతం ట్రాలీ ఆటో నడుపుతూ జీవనోపాధి సాగిస్తున్నట్లు చెప్పాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు

మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలి బిఆర్ఎస్వి డిమాండ్

తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కెసిఆర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ సందీప్ రెడ్డి పలువురు బిఆర్ ఎస్వి నాయకులతో కలిసి తాండూరు పట్టణ ఎస్ఐ రమేష్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పైన బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కెసిఆర్ కెసిఆర్ పై చేసిన వ్యాఖ్యలు సరికాదని హెచ్చరించారు.కరీంనగర్ లో జరిగిన సన్మాన సభలో తెలంగాణ సాధనపరుడు అయినటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర్ గౌరవానికి భంగం కలిగేలా,బీహార్లో దొంగ నోట్ల ప్రెస్ పెట్టి అట్టి నోట్లని పోయినసారి ఎలక్షన్ లో ఖర్చు పెట్టావు అని ఆధారాలు లేని మాటలు అనడం ఎంత వరకు సమంజసమని బండి సంజయ్ ని ప్రశ్నించారు.ఒక భాధ్యత గల పదవిలో ఉండి ,తెలంగాణ కోసం చావు అంచుల దాకా వెళ్ళొచ్చిన కెసిఆర్ పట్ల మీ వ్యాఖ్యలు సరికాదని ఆయనకు క్షమాపణ చెప్పి వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాడి చేశారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ పైన లేనిపోని చిల్లర మాటలు ఆడితే సహించేదిలేదని హెచ్చరించారు. బండి సంజయ్ పై కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రంలో బిఆర్ ఎస్ వి జిల్లా సభ్యుడు దత్తాత్రేయ,బిఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షుడు వినోద్,తేజ పాల్గొన్నారు.

పారిశ్రామిక పార్కుకు భూములిచ్చేందుకు సమ్మతి తెలిపిన రైతులకు నష్టపరిహారం ఇస్తున్నాం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 25(ప్రజా జ్యోతి): పారిశ్రామిక పార్క్ కు భూములను ఇచ్చేందుకు సమ్మతి తెలిపిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారము కలెక్టరేట్ సమావేశం హాలు నందు జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన దుద్యాల మండలం హకీం పెటకు సంబంధించి 114 మంది రైతులతో సంప్రదింపులు కార్యక్రమము నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హకీం పెట్ గ్రామంలో మొత్తం పట్టా భూమి 146 .34 గుంటల భూమి ఉందని, స్వచ్ఛందంగా ముం దుకు వచ్చిన రైతులతో అగ్రిమెంటు తీసుకొని ముందుకు వేళతా మన్నారు. జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ నిర్ణయం ప్రకారము అవార్డు, చెక్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందన్నారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే విడతలో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అరత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ అండ్ బిఇఇ శ్రీధర్ రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల మండలం తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం ప్రారంభించిన వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చ్ 25 (ప్రజాజ్యోతి): యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం ప్రారంభించిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం' పథకాన్ని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.శేరిలిం గంపల్లి నియోజకవర్గ యువత అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏప్రిల్ 5వ తేదీ లోపు ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలని పిలుపునిచ్చారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులతో 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్, నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పం తో, యువత సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, గౌరవ ముఖ్యమంత్రి మంత్రులు ఈ పథకం కోసం రు.6,000/–(ఆరు వేల కోట్ల) కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ పథకం కింద, లక్ష రూపాయల వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ, రెండు లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ,మూడు లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారుఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి), వెనుకబడిన తరగతులు (బీసీ),(ఈ.డబ్లు.ఎస్) మరియు మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని.ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం,అరత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని. ఈ కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, రేణుక,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి, బాష్పక నాగమణి,బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి, భాగ్యలక్ష్మి, మహిళ నాయకులు పార్వతి, పర్వీన్, జయ, ప్రియదర్శిని, అనిత, దుర్గ, శ్రీజ రెడ్డి, విజయ లక్ష్మి, నియోజకవర్గ నాయకులు శేఖర్ ముదిరాజ్, కావూరి ప్రసాద్, వీరేందర్ గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, వాసు, కట్ల శేఖర్ రెడ్డి, మిరియాల ప్రీతం,ఉరిటీ వెంకట్ రావు, మన్నెపల్లి సాంబశివరావు, పట్వారీ శశిధర్, సంగారెడ్డి,యాదయ్య గౌడ్, నర్సింహ గౌడ్, లక్ష్మీ నారాయణ, ఖాజా, శివ, విష్ణు,సౌందర్య రాజన్, వాసు, కృష్ణ యాదవ్, కృష్ణ గౌడ్,విల్సన్,యలమంచి ఉదయ్ కిరణ్, రవి, వెంకన్న, శంకర్, వెంకటేష్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, చెన్నయ్య సాగర్,వెంకట్ సాగర్,అంజన్న సాగర్, అమరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్, శివానంద్ రెడ్డి, రాంబాబు, చందన గర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

కేశంపేట, మార్చి 25 (ప్రజా జ్యోతి) : కేశంపేట మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన కానుగుల చంద్రయ్య ఆదివారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.5000/–ఆర్థిక సహాయం అందజేశారు, హెచ్ఎం సంతోష్ బాబు రూ.2000/–, గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రూ. 1000/– రూపాయలు ఆర్థిక సాయం అందజేశార. సోమవారం కానుగుల చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు,వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసానిచ్చారు.

అంత్యక్రియలకు రూ 5వేల ఆర్థిక సహాయం

- కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆర్‌సి గౌడ్

తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి : తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి నర్సమ్మ అనే మహిళా అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూర్ మండల బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతురాలు నర్సమ్మ అంత్యక్రియలకు తనవంతుగా రూ 5000ల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెప్పారు . దుఃఖంలో ఉన్న పేద కుటుంబాలను ఓదార్చడం వారికి తోచినంత సహాయం చేయడం కోసం మరింత మంది ముందుకు రావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు, యువ నాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల హక్కులకు భంగం కలిగిస్తే ఊరుకోం

- అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆశ వర్కర్లు
- ఆశ వర్కర్లకు 18 వేల వేతనం చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్

తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి : ఆశా వర్కర్ల హక్కులకు భంగం కలిగిస్తే ఊరుకోమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాండూర్ అంబెడ్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు రూ 18వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నేడు చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపు ఇచ్చారని చెప్పారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా 23 తేదీ నుంచే అర్ధ రాత్రి వేల ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని విమర్శించారు. ఆశ వర్కర్లు చేస్తున్న శ్రమ ఫలితానికి వేతనం చెల్లించేందుకు ప్రభుత్వానికి అడిగే హక్కు కూడా లేదా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ ఆశ వర్కర్లు అనిత, రాజేశ్వరి, రాధమ్మ, అరుణ,జగదేవి, శ్రీదేవి, లక్ష్మి, శోభ, హేమలత, కౌసల్య, రమాదేవి,మంగమ్మ, మున్ని, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయల వేలం పాటను దక్కించుకున్న విష్ణుమూర్తి

- గత ఏడాది కంటే 56 వేలు అధికం
- వెల్లడించిన దేవదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్

తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి : తాండూరు పట్టణంలోని శ్రీ బావిగీ భద్రేశ్వర జాతర ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కొబ్బరికాయల వేలం పాటలో మహబూబ్నగర్ జిల్లా అల్లీపూర్ వాసి విష్ణుమూర్తి అనే వ్యక్తి భద్రేశ్వర దేవాలయంలో జరిగిన వేలం పాటలో పాల్గొని అత్యధికంగా పాట పాడి సొంతం చేసుకున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది జాతర ఉత్సవాలలో ఒక లక్ష 6 వేలకు కొబ్బరికాయల విక్రయానికి వేలంపాటలో దక్కించుకోగా ప్రస్తుతం రూ 1లక్ష 61వేలు పలికిందని చెప్పారు. ఇట్టి వేలంపాటలో అందరికంటే ఎక్కువ పాట పాడిన వ్యక్తి విష్ణుమూర్తికి కొబ్బరికాయల విక్రయం చేసుకొనుటకు దేవదాయ శాఖ కమిటీ ద్వారా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. జాతర ఉత్సవాలు ముగిసే వరకు కొబ్బరికాయల విక్రయాలు జరుపుకుంటారని తెలిపారు. ఇట్టి వేలం పాటలో తాండూరు పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులు. ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు పాల్గొన్నారు.

"ఢిల్లీలో సంసద్ ఘోరావ్"...

- పార్లమెంట్ ముట్టడికి పరిగి
- కాంగ్రెస్ నాయకులు

పరిగి, మార్చి 25 (ప్రజాజ్యోతి) : బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ అలాగే ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపుమేరకు నేడు ఢిల్లీలో సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి పరిగి నియోజకవర్గం నుండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి జగన్ ఆధ్వర్యంలో ఢిల్లీకి నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి జగన్, యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్, గండీడ్ మండల అధ్యక్షులు సైతేజ రెడ్డి , పరిగి మండల ఉపాధ్యక్షులు వివేక గౌతమ్ స్వచ్ఛందంగా డిల్లీకి వెళ్ళారని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను ఆదుకొని ఉద్యోగాలు విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయకపోవడంపై తెలంగాణ రాష్ట్రానికి సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు అని చెప్పి ఇప్పటికి ఇవ్వకపోవడం పై అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని యువజన కాంగ్రెస్ నాయకులు పార్లమెంటు ముట్టడికి పిలుపు ఇవ్వడంతో ఢిల్లీలోనే యూత్ కాంగ్రెస్ ఆఫీస్ నుండి ర్యాలీగా రావడంతో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద పోలీసు బలగాలు చుట్టుముట్టి అరెస్టు చేయడం జరిగిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలని యూత్ కాంగ్రెస్ పరిగి నియోజకవర్గ అధ్యక్షులు జగన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని అన్నారు.

పట్టబద్దుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన ఆర్ఎంపి,పిఎంపి వైద్య సేవకులు

జగిత్యాల్ టౌన్,మార్చి 25, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ఆర్ఎంపి,పిఎంపి వైద్య సేవకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
శాసన మండలి సమావేశాలలో ఆర్ఎంపి, పీఎంపి సమస్యలు ప్రభుత్వం దృష్టికి మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం

జీవన్ రెడ్డి మాట్లాడుతూ
గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తుంది ఆర్ఎంపి, పీఎంపి వైద్య సేవకులే అని అన్నారు.గ్రామాలలో వారు సేవలతో పాటు వైద్య సూచనలు అందిస్తుంది ఆర్ఎంపి, పిఎంపి వైద్య సేవకులు.కరోన సమయంలో గ్రామాలలో ప్రాధమిక చికిత్స లో కీలక పాత్ర పోషించింది ఆర్ఎంపి,పిఎంపి వైద్య సేవకులు అని అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆర్ఎంపి, పిఎంపి లను వైద్య సేవకులుగా గుర్తించి వారికి శిక్షణ ఇచ్చారు అని తెలిపారు. ఆర్ఎంపి,పిఎంపి సమస్యలపై ఇటీవల శాసన మండలి సమావేశంలో మాట్లాడాను అని అన్నారు.మీ సమస్యల పరిష్కారానికి మా సహకారం ఉంటుంది అని జీవన్ రెడ్డి అన్నారు.

పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలి టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి :
సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే,ఆయన సతీమణి సావిత్రీ భాయి పూలే లకు భారత రత్న ప్రకటించాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కేంద్రప్రభుత్వంను డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన బీసీ జేఏసీ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.మహాత్మా బిరుదు దేశంలో అన్నింటికన్నా చాలా గొప్పదన్నారు.దీనికి దేశ వ్యాప్తంగా ప్రజలు పూలే,గాంధీజీకి మాత్రమే ఇచ్చారన్నారు.పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని,అలాగే తెలంగాణ అసెంబ్లీలో సైతం ఏకగ్రీవంగా పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేయాలని కోరారు.. ఈ మేరకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాశ్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి మారిశెట్టి ఆశోక్,,మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ,జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు పుప్పాల నర్సింగ రావు,తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల టౌన్, మార్చి25,ప్రజాజ్యోతి:
జగిత్యాల నియోజకవర్గం లోని వివిధ కారణాలతోని ఆసుపత్రిలో

చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఎమ్మెల్సీ కి అర్జీ చేసుకోగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సీఎం సహాయనిది నుండి మంజూరైన చెక్కులను ఈరోజు జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, పట్టణ మరియు మండల అధ్యక్ష కార్యదర్శులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాలలో ఎమ్మెల్సీ ఎల్. రమణ మీడియా సమావేశం

సి ఎం సహాయనిది నుండి మంజూరైన చెక్కులను... జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు....

జగిత్యాల, మార్చి25, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్నంలోనిపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ పార్టీ మారిన ఎమ్మెల్యేల పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని ఎమ్మెల్సీ ఎల్. రమణ స్పీకరను కోరారు..బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ వారిపై ఫిర్యాదు చేయడం జరిగిందని.. ఎందుకు చర్యలు తీసుకోవటంలేదన్నారు రైతుల రుణ మాఫీ పై ప్రభుత్వ స్పష్టత లేదని...రైతులందరికీ బేషరతుగా రుణ మాఫీ చేయాలని ఎల్. రమణ డిమాండు చేశారు...ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, పట్టణ మరియు మండల అధ్యక్ష కార్యదర్శులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలి పట్టబదుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,మార్చి 25, (ప్రజా జ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రజా ప్రతినిధిగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తో పాటు ప్రజా ఆస్తులు కూడా సంరక్షించడం బాధ్యత.

ఎస్ ఆర్ ఎస్ పి నిర్మాణ దశలో ధరూరు రెవెన్యూ గ్రామం నుండి 200 ఎకరాల భూమి సేకరించిన భూములు జగిత్యాలకు వరంగా మారాయి.
ప్రజా జీవితంలోకి అడుగు పెట్టినప్పటి నుండి జగిత్యాల భవిషత్ ను దృష్టిలో ఉంచుకొని ప్రజా ఆస్తులు రక్షించిన.
దరూర్ లో ప్రభుత్వ భూములు పరిరక్షించడం తో జగిత్యాల కలెక్టరేట్,ఎస్ పీ కార్యాలయం నిర్మించుకోవడం, జరిగింది. దేవాదాయ శాఖ ఆస్తులు రక్షించడం కూడా ప్రధానం గా భావించాను.ప్రజలు దేవుడి పైభక్తి తో ప్రభుత్వ సహకారం లేకుండా రామాలయం నిర్మాణం చేపట్టారు. భూములు అన్యాక్రాంతం కాకుండా ఉద్యమించినం.నర్సింగ్ పూర్ లో వందలాది ఎకరాలు గతంలో కొంతమంది అనర్హులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కాజేసిన భూములు రక్షించాల్సిన బాధ్యత ఉంది.ధరణి ని ఆసరాగా చేసుకుని కొంతమంది సర్వే నంబర్ 437, 251లలోని భూములును రికార్డుల్లో అనర్హులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నమోదు చేసుకున్నారు.వ్యక్తిగతంగా కాదు ప్రజా ఆస్తుల పరిరక్షణ బాధ్యత గా భావించిన.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాక్రాంతమైన భూమి వివరాలు తెలుపాలని జనవరి 18 న జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా లేఖ రాశాను.ఏడాది తర్వాత సర్వే నంబర్ 437 కు సంబంధించిన వివరాలు మాత్రమే అందజేశారు.251 సర్వే లోని భూమి వివరాలు అందజేయాల్సి ఉంది.
అన్యాక్రాంతం అయిన భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాను.జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు.437 లో 90 ఎకరాల భూమి అనర్హుల పేర్లు చేర్చినట్లు గుర్తించి, చర్యలు చేపట్టారు.అసైన్మెంట్ భూమి 13.21 ఎకరాలు నిబంధనలు ఉల్లంఘించి క్రయ విక్రయాలు జరిగిన భూమితో పాటు 76 ఎకరాల 19 గుంటల భూమి స్వాధీనం చేసుకున్నారు.అన్యాక్రాంతమైన ఎకరాల 90 ప్రభుత్వ భూమిని కలెక్టర్ స్వాధీనం చేసుకోవడం పై హర్షం వ్యక్తం చేస్తున్న. ప్రజా ఆస్తులు పరిరక్షించాననే ఆత్మ సంతృప్తి మిగిలింది.నర్సింగ్ పూర్ గ్రామంలోని భూములు నిరుపేదలు, బలహీన వర్గాల అభివృద్ధి కి మొదటి ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ప్రజావసరాలు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి.అనర్హులు అని తెలిసి కూడా భూములు పట్టాలు చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి.
సర్వే నంబర్ 251 కు సంబంధించి కూడా అక్రమ పట్టాలు రద్దు చేసేందుకు చర్యలు చేపట్టాలి.న్యాయపరమైన చిక్కులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.
భవిష్యత్ లో ఇటువంటి పొరపాట్లు జరుగకుండా అక్రమనదారులపై చర్యలు తీసుకోవడం తో పాటు అక్రమంగా పట్టాలు చేసిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు సైతం ఉన్నాయని,విచారణ చేపట్టి స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నా.నర్సింగ్ పూర్ లో ప్రభుత్వ భూములు జగిత్యాల కు ఒక వరమని, భవిషత్ తరాల అవసరాలకు ఉపయోగపడతాయని అన్నారు.
ఆశించింది లభించనప్పుడు ఎవరికైనా కొంత అసంతృప్తి ఉండడం సహజమని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవలు అందించిన.జీవితం చివరి క్షణాల వరకు ప్రజలకు సేవలు అందిస్తాను.
నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవలు అందించిన అనుభవంతో హోదా ప్రధానం కాకుండా, ప్రజల కోసం పని చేస్తా అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

ఉగాది తర్వాత తెలంగాణలో హైవోల్టేజ్ పాలిటిక్స్!

ప్రధాన పార్టీల కొత్త ప్లాన్స్ ఇవేనా?..

విమర్శలు.. ప్రతివిమర్శలు, కౌంటర్లు.. ఎన్ కౌంటర్లతో ఇప్పటి వరకు సాగిన తెలంగాణ రాజకీయం

ఇక కొత్త ట్రాక్ లోకి వెళ్లబోతోంది

ధర్మపురి /రాజేష్ బొంగురాల (మార్చి 25)ప్రజా జ్యోతి :
తెలుగు వారి కొత్త ఏడాది ఉగాది తర్వాత అంతా అంతా ఫేస్ టూ ఫేస్.. నెక్ టూ నెక్ అనేలా హై వోల్టేజ్ పాలిటిక్స్ సాగబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ప్రధాన పార్టీలు తమ కొత్త అస్త్రాలను సిద్ధం చేసుకుంటుంటే వాటిని ఎదుర్కొనేందుకు ప్రత్యర్థులు కౌంటర్ ప్లాన్ లు రెడీ చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ కు ఇచ్చిన ఏడాది గవుడు ముగిసిపోవడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు అధికార పక్షంపై సై అంటే సై అనేలా రాజకీయం చేసేందుకు సై అంటున్నారు.
మూడు ప్రధాన పార్టీల మధ్య పొలిటికల్ వార్ నేపథ్యంలో ఈసారి ఉగాది పొలిటికల్ పంచాంగంలో ఎలాంటి టర్న్ లు.. యూ టర్న్ లు మరెలాంటి ట్విస్ట్ లు ఉండబోతున్నాయనేది ఇంట్రెస్టింగ్ గా మారింది.
మంత్రి వర్గ విస్తరణతో ప్రజాక్షేత్రంలోకి ప్రజాక్షేత్రంలో పార్టీ కార్యక్రమాలను స్పీడప్ చేసేందుకు అధికార కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తోంది. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న మంత్రి వర్గ విస్తరణను దాదాపుగా ఉగాది నాటికి అటు ఇటుగా పూర్తి చేసి పార్టీ, ప్రభుత్వ పరంగా కొత్త జోష్ నింపేందుకు కసరత్తు చేస్తోంది. నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గ కూర్పు చేసి పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపాలని చూస్తోంది. రాష్ట్రానికి కొత్తగా వచ్చిన ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సైలెంట్ గా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా స్టేట్ పాలిటిక్స్ ను రంజుగా మార్చేందుకు హస్తం పార్టీ అవసరమైన ప్లాన్లు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.
కేసీఆర్ నయా స్కెచ్
బీఆర్ఎస్ సైతం ఉగాది అనంతరం సరికొత్త కార్యచరణతో ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఉగాది కంటే ముందే ఆ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కారు పార్టీ సిద్ధం అవుతున్నది. పార్టీ ఆవిర్భావదినోత్సవం వేదికగా

పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ కేసీఆర్ కీలక దిశానిర్దేశం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ వైఫల్యాలు, నిర్ణయాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్నా అధినేత కేసీఆర్ ప్రజాక్షేత్రానికి దూరంగా ఉండటం గులాబీ పార్టీకి పెద్ద మైనస్ అనే టాక్ వినిపిస్తోంది. దీంతో పార్టీ ప్లీనరీ తర్వాత నయా స్కెచ్ తో కేసీఆర్ పార్టీని ముందుకు తీసుకుపోబోతున్నారనే చర్చ గులాబీ పార్టీలో వినిపిస్తోంది. అధికార కాంగ్రెస్ రౌండప్ చేసేలా కొత్త కార్యచరణను సిద్ధం చేసుకుని ఉగాది తర్వాత ఆచరణలో పెట్టి పెట్టేందుకు గట్టి ప్రయత్నాలు ఉండబోతున్నట్లు చర్చ జరుగుతోంది.
బీజేపీని ఊరిస్తున్న కొత్త బాస్ పోస్టు
తెలంగాణ బీజేపీలో రోజు రోజుకు కొత్త ఊపు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో తన కెపాసిటీని పెంచుకుంటూ వస్తున్న బీజేపీలో కొత్త బాస్ అంశం ఇప్పటికీ ఊరిస్తూనే ఉంది. రాష్ట్ర రథసారథిగా కొత్త వ్యక్తి నియామకం దాదాపు ఖరారైందని ఏ క్షణమైనా రాష్ట్ర అధ్యక్షుడి పేరును పార్టీ పెద్దలు అనౌన్స్ చేస్తారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ విజయాలతో జోరుమీదున్న కమలం పార్టీలో కొత్త అధ్యక్షుడు నియామకం ఆసక్తిని పెంచుతోంది. ఈ విషయంలో చాలా కాలంగా ఏకాభిప్రాయం కోసం ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ.. సుదీర్ఘ కసరత్తు, సంప్రదింపుల అనంతరం కొత్త అధ్యక్షుడి పేరును ఉగాది వరకు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర నేతలకు ఇప్పటికే అమిత్ షా టార్గెట్ విధించారు. ఇటీవల తనతో భేటీ అయిన రాష్ట్ర నేతలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం తద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకోవడమే టార్గెట్ గా పెట్టుకోవాలని స్టేట్ లీడర్స్ కు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీజేపీకి కొత్త బాస్ నియామక ప్రక్రియ జరిగిపోతే ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ పై బీజేపీ సరికొత్త ఉత్సాహంతో రాజకీయం సాగించనుందనే చర్చ జరుగుతోంది.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సైకిల్ల పంపిణీ

చొప్పదండి, మార్చి 25 (ప్రజా జ్యోతి): చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సహకారంతో విద్యార్థులకు 20 సైకిల్లు పంపిణీ చేశారు.గతంలో కూడా ఈ సంస్థ కుట్టుమిషన్లు, స్పోర్ట్స్ మెటీరియల్ ,స్పోర్ట్స్ డ్రెస్సులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు

వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ కార్యదర్శి జమున అనేక సందర్భాలలో పాఠశాలకు సహాయ సహకారాలు అందజేశారని అభినందించారు. బాలిక విద్యకు ప్రోత్సాహం ఇస్తున్నారని, బాలికల నమోదుకు తోడ్పడుతున్నారని అన్నారు. సంస్థ కార్యదర్శి జమున మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ఎదగాలని, ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా కడారి అశోక్ రావు కార్యదర్శిగా సౌదరి మహేందర్ యాదవ్

సుల్తానాబాద్ మార్చి 25 (ప్రజా జ్యోతి)
బిజెపి పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం నియమించారు జిల్లా ప్రధాన కార్యదర్శి గా సుల్తానాబాద్ చెందిన కడారి అశోక్ రావు జిల్లా కార్యదర్శిగా సౌదరి మహేందర్ యాదవ్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఈ సందర్భంగా సౌదరి మహేందర్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలోపేతానికి కృషి

చేస్తానని హామీ ఇచ్చారు నా నియమానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి మీసా అర్జున్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు

పేకాట స్థావరం పై దాడి

జగిత్యాల రూరల్, మార్చి25, ప్రజాజ్యోతి:
జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారని పక్కా సమాచారంతో పేకాట

స్థావరంపై పోలీసులు దాడి చేయగా 6 గురిని అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద 25869 రూపాయలు లభించినవి అని తెలిసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బి ఆర్ ఎస్ నాయకులకు ఎన్ ఎస్ యూ ఐ బంపర్ ఆఫర్

- **భూ అక్రమణలు,అవినీతి దందాలు నిరూపిస్తే రూ.కోటి గిఫ్ట్**

గోదావరిఖని , మార్చి 24 (ప్రజా జ్యోతి)
ఎన్ఎస్ఈఐ రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు దాసరి విజయ్ బిఆర్ఎస్ నాయకులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై టిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.మంగళవారం గోదావరిఖని క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.టిఆర్ఎస్ నాయకులు తమ పార్టీ నాయకులపై చేసిన ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.తమ

పార్టీ నాయకులపై టిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేశారు.తమ నాయకులు అక్రమాలు,భూకబ్జాలకు పాల్పడ్డారని నిరూపిస్తే రూ కోటి బహుమతిగా ఇస్తానని ప్రకటించారు.ఇప్పటికైనా గులాబీ పార్టీ నాయకులు తమ వైఖరిన మార్చుకోవాలని అనవసరపు వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.
విలేకరుల ఈ సమావేశంలో నాయకులు ఎన్ ఎస్ యూ ఐ టౌన్ ప్రెసిడెంట్ శివ,నాయకులు కోదాట శంకర్,అరవింద్,రాజకుమార్,రవి,శ్వేత,కళావతి,రాజమ్మ, పోషమ్మ,లక్ష్మి,రాజేశ్వరి,సరస్వతి,తిరుమల పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పై కళాజాత

చొప్పదండి, మార్చి 25 (ప్రజా జ్యోతి):
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో మంగళవారం కళాజాత నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత శుభ్రత పై తెలంగాణ సాంస్కృతిక సారధి గొల్లపల్లి శ్రీకాంత్ చారి బృందం

పాటలు పాడుతూ వివరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జయరాజు,సారధి కళాకారులు ఓల్లాల వాణి, పొద్దుపొడుపు శంకర్,దుర్గ%శీ% మురళి, ఖైరీ తిరుపతి,పుల్ల శ్రావణ్,సోనీ పటేల్, చిలుమల రాధా,గసికంటి సంధ్య, పంతంగి అర్చన, కంసాని ఉదయ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

చొప్పదండి ,మార్చి 25 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలంలో అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 30,000 రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని మండల బిజెపి అధ్యక్షుడు మొగిలి మహేష్ డిమాండ్ చేశారు. బిజెపి నాయకులతో కలిసి మంగళవారం తాహసిల్దార్ నవీన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. వడగండ్ల వర్షం వల్ల కాట్నపల్లి, మల్లన్నపల్లి, రుక్మాపూర్ గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. దాదాపు 500 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో దెబ్బతిన్న పంటలపై మండల వ్యవసాయ అధికారులు సర్వే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తోట కోటేష్, సింగిరెడ్డి భూమిరెడ్డి, నరసింహారెడ్డి, కిట్టుగౌడ్, పెద్ది వీరేశం, రాజారామ్, జక్కుల అంజయ్య ఐలయ్య కుక్కల అంజయ్య, సాదుల రమేష్, పాలోజి వెంకటరమణ, కసాడి అఖిల్, ఎడ్ల సురేష్, బండారి సంపత్ ,చాతర్ల శ్రీనివాస్, తాళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

ఫౌంటెన్ కాదండోయ్.. పైప్ లైన్ లీకేజీ

-మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజి
-ఎగిసిపడి వృధాగా పోతున్న తాగునీరు

ఇల్లెందు, మార్చి 25, ప్రజాజ్యోతి : మండలంలోని బొల్లి నగర్ సమీపంలో ప్రధాన రహదారికి ప్రక్కనే మిషన్ భగీరథ తాగు నీటి పైప్ లైన్ లీకేజీ తో విలువైన తాగునీరు వృధాగా పోతుంది. పైప్ లైన్ లీకేజ్ కావడంతో నీరు భారీగా ఎధ చీమ్ముతూ ఫౌంటెన్ ను తలపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి తాగునీరు వృధా కాకుండా కాపాడాల్సిన అవసరం ఉందని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

నవోదయ సీటు సాధించిన షణ్ముఖ నాయక్

టేకులపల్లి, మార్చి 25, ప్రజాజ్యోతి : మండలంలోని దంతాలు తండా గ్రామం ఎంపీపీఎస్ పాఠశాలలో చదివే భూక్య షణ్ముఖనాయక్ తండ్రి రమేష్ అనే విద్యార్థి నవోదయలో మంచి ప్రతిభ కనబరిచి సీటు కైవసం చేసుకున్నాడు. సీట్ కైవసం చేసుకున్నందుకు ఎంపీపీఎస్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు భూక్య షణ్ముఖ నాయక్ ను అభినందించారు. విశేషమేమిటంటే తండ్రి ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడై ప్రభుత్వ పాఠశాలలో చదివించి ప్రభుత్వానికి సంబంధించిన నవోదయ స్కూల్లో మంచి ప్రతిభ కనబరిచి సీట్ సాధించడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు. వారి తండ్రి ఆనందాన్ని మాటల్లో చెప్పలేమని వారు తెలిపారు.

ఖాజా గౌస్ కు ఘన సన్మానం

ఇల్లందు, మార్చి 25, ప్రజాజ్యోతి : ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో - ఆర్డినేటర్ గా నియమితులైన ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉ

ద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలో గల అర్మన్ షరీఫ్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో - ఆర్డినేటర్ గా నియమితులవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం ఖాజా గౌస్ మోహినుద్దీన్ నిరంతరం కృషి చేస్తుండడంతో ఏఐసిసి గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్మన్ షరీఫ్ మజీద్ కమిటీ పాల్గొన్నారు.

ఏరియా యాజమాన్యం, గుర్తింపు సంఘం ప్రతినిధులతో సమావేశం

కార్మికులు ఎదుర్కొనే పలు సమస్యలపై జీఎం కు వినతి

ఇల్లందు, మార్చి 25, ప్రజాజ్యోతి : ఇల్లందు ఏరియా యాజమాన్యం, ఏరియా గుర్తింపు సంఘం ప్రతినిధుల మధ్య మంగళవారం ఏరియా స్థాయి నెలవారి సమావేశం జియం కార్యాలయంలో జరిగింది. గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎస్సిడబ్ల్యూయు - ఏఐటియుసి) డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. సారయ్య హాజరై ఇల్లందు ఏరియాలో పనిచేసే కార్మికులు వారి పని స్థలాలలో ఎదుర్కొనే పలు సమస్యలు, విన్నపాల గురించి

ఏరియా జియం వీసం. కృష్ణయ్య దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కార దిశకై చర్యలు చేపట్టాలని కోరారు. జియం స్పందించి సాధ్యమయ్యేంత వరకు ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓటు జియం రామస్వామి, కెఓసి పిఓ గోవింద రావు, జెకె ఓసి పిఓ ఎ. కృష్ణ మోహన్ రావు, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ రాజారాం, నాయకులు రమేష్, శ్రీనివాస్ రావు, అధికారులు పాల్గొన్నారు.

ఐకేపీ గ్రామదీపికల అరెస్టు అప్రజాస్వామికం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్

సత్తుపల్లి మార్చి25 ప్రజా జ్యోతి: ఐకేపీ గ్రామ దీపికలకు (వి.ఓ.ఏ లు) కనీస వేతనాలు నేరుగా సెర్ప్ ద్వారా ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా బుధవారం ఉదయం వేంసూరు పోలీసులు గ్రామదీపికలను అరెస్టు చేశారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అరెస్టులు అప్రజాస్వామి కమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో వి.శృంగారం,అల్లి మల్లిశ్వరి,కిన్నెర సుగుణ,కలపాల భవాని లు వున్నారు.

కాలేజీ జీవితం ఒక మధుర జ్ఞాపకం

- ఘనంగా మైనింగ్ మూమెంట్స్-25
- ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్మోహన్, సింగరేణి జీఎం (క్వాలిటీ) కన్నకయ్య

కొత్తగూడెం, మార్చి 25, ప్రజాజ్యోతి : ప్రతీ విద్యార్థి జీవితంలో కాలేజీ రోజులు ఒక మధురమైన జ్ఞాపకాలని కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి జగన్మోహన్ రావు, సింగరేణి జిఎం (క్వాలిటీ) కన్నకయ్యలు అన్నారు. మంగళవారం కేఎస్ఏం కళాశాల మైనింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో "మైనింగ్ మూమెంట్స్-25" పేరుతో ఫేర్వెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి జిఎం (క్వాలిటీ) కన్నకయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ టి జగన్మోహన్ రావు హాజరై ప్రసంగించారు. ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువుల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ విద్యార్థి దశలో ఈ నాలుగేళ్ల విలువైన సమయాన్ని నేర్చుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇక్కడ నేర్చుకున్నవే భవిష్యత్తులో ఉద్యోగాలు చేసే సమయంలో పనికొస్తాయి అన్నారు. అనంతరం విద్యార్థులు తో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

కళాశాలను వీడి వెళ్లిపోతున్నామని బాధలో కొందరు విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎక్కడికి వెళ్లినా... ఏ రంగంలో స్థిరపడినా... మళ్లీ అందరం కలుసుకోవాలని విద్యార్థులందరూ ప్రతిభ బూనారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవి కిరణ్, డి.కోటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కూడు పెట్టని కుల వృత్తి!

- వేసవిలో ప్రతి ఇంట్లో చల్లని కుండ
- టీ స్టాల్ లో కుండ చాయ్ స్పెషల్
- పురాతన వస్తువుల వైపు మొగ్గు
- సీజన్ వచ్చినప్పుడే అమ్మకాలు
- ఆశించిన మేర ఆదాయం లేక అవస్థలు.!

ఇల్లందు, మార్చి 25, ప్రజాజ్యోతి: ఆధునిక యుగంలో మట్టి పాత్రల వాడకం తగ్గిందనే చెప్పొచ్చు. దింతో కుల వృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ఆకలి కేకలు తప్పడం లేదు. ప్రస్తుతం ఏ ఇంట చూసినా ఫ్రిజ్ లు, లోహపు పాత్రలే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో చల్లని కుండ నీళ్లను తాగేందుకు జనాలు ఇష్టపడుతుంటారు. టీ స్టాల్ లో కూడా కుండ చాయ్ స్పెషల్ కాగా, పెరుగు షాపుల్లో కుండ పెరుగుకు భలే గిరాకీ ఉంటుంది. మోడ్రన్ యుగంలో కుండల వాడకం పెరిగినప్పటికి ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని కుమ్మరులు అంటున్నారు. ఆయితే నిపుణులు మాత్రం మట్టి కుండలను వాడడం వలన ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని సూచిస్తున్నారు. ఆధునిక

యుగంలో అలంకార వస్తువులుగా అనేక మట్టి పాత్రలు పట్టణాల్లో కనబడుతున్నాయి. పెద్ద పెద్ద కూజాల వంటి పాత్రలు వాటిపై అనేక అలంకారాలతో పువ్వులు మొదలగు వాటితో ఎంతో అందంగా కనబడుతున్నాయి. నీళ్లకు కూజాలు, కుండలు, దీపావళికి ప్రమీదల కొరకు మట్టి పాత్రలు పట్టణాలలో ఇప్పటికీ కనబడుతూనే ఉన్నాయి. అంతరించి పోతున్న కుమ్మరి వృత్తికి పాత వాసనాలు తెలియజేయడానికి ఇవే ఆధారాలు కుమ్మరి వామి అనగా ఆరిన కుండలను కాల్చడానికి ఉపయోగించే ఒక పొయ్యి లాంటిది ఇది అర్ధ చంద్రాకారంలో ఉండి మధ్యలో సుమరు మూడడుగల ఎత్తు ఉండి కింద ఒక అడుగు కైవారంలో ఒక రంధ్రం ఉండి ఒక్కడుగు మందంతో గోడ ఉండి ఆ గోడ రానురాను ఎత్తు చివరకు భూ మట్టానికి ఉంటుంది. దీనినే కుమ్మరి వామి అంటారు. ఆరిన కుండలను ఇందులో నిండుగా వరుసగా పేర్చిన తర్వాత అన్ని కుండలను కలిపి పైన చెత్త, ఇతర ఆకులు, అలుములతో కప్పులాగా వేసి దానిపై బురద మట్టితో ఒక పొరలాగ అంతటికీ ఒక కప్పు వేస్తారు. ఇప్పుడు ముందున్న రంధ్రంలో చెత్త, కంపలు మొదలగునవి వేసి మంట పెడతారు. అలా సుమారు ఒక రోజు కాల్చి ఆ తర్వాత దాన్ని అలాగే వదిలేస్తారు. ఆ వామి చల్లారిన తరువాత ఒక వైపున మెల్లిగా పై నున్న కప్పును తొలగించి తనకు కావాల్సిన కుండలను తీసుకుంటారు. ఆవిదంగా కుమ్మరి కుండలను తయారు చేస్తారు.

మట్టి కుండ ప్రత్యేకతలు
మట్టి కుండలు గతంలో ప్రతి ఇంట్లోను అత్యవసరం. నీళ్లు తాగే గ్లాసులు తప్ప ఇంకొన్ని చిన్న వస్తువులు తప్ప మిగతావన్ని మట్టితో చేసినవే అదొక సాంప్రదాయం. మట్టి కుండల్లో చేసిన వంటలు రుచిగా ఉంటాయని నమ్మేవారు. ఆ తర్వాత కొంత కాలానికి లోహపు పాత్రలు వచ్చినా కొన్ని వంటలను మట్టి పత్రాలతోనే వండేవారు. అలా వంటింటి పాత్రలే కాక ఇళ్లలో ధాన్యం నిల్వ చేసుకునే పెద్ద వస్తువులైన ఓడ, కాగు బాన, నీళ్ల తొట్టి, పొంత మొదలగునవి కూడా మట్టితో చేసినవే. ప్రస్తుతం ఇటువంటివి చాలా వరకు కనుమరుగయ్యాయి. కొన్ని ఇళ్లలో పాతవి కొన్ని ఇప్పటికి కనబడతాయి. కరోనా మహమ్మారి పుణ్యమా అంటూ ప్రతి ఇంట్లో కుమ్మరి కుండలు వచ్చాయి. ఇంట్లో ఫ్రిజ్ ఉన్న నీరు తాగడం చాలా వరకు తగ్గించుకున్నారు. అంతే కాకుండా బిర్యానీ సెంటర్లలో కూడా కుండ బిర్యానీ చేస్తున్నారు. గతంలో మన తాతలు, తల్లులు కుండలలో వంట చేసుకునే వాళ్ళం అని చెబితే విన్నాం. ఇప్పుడు పలు దుకాణాల సముదాయాలలో ప్రస్తుతం చూస్తూ ఉన్నాం. రాబోయే తరంలో పాత రోజులు రావచ్చేమో అందుకే ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఏది ఏమైనా ప్రస్తుత కాలంలో కొంత మేరకైనా మట్టి పాత్రలను వాడి కుమ్మరులకు ఉపాది కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఐ.ఎన్.టి.యు.సి లోయువతకు ప్రాధాన్యం వైస్ ప్రెసిడెంట్ రజాక్

సత్తుపల్లి మార్చి25 ప్రజా జ్యోతి. సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ అడ్వసరీ బోర్డ్ చైర్మన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో , జనక్ ప్రసాద్ నాయకత్వంలో,సింగరేణిలో నూతనంగా బొగ్గు బావులు సాధిస్తామని , సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయినటువంటి సొంత ఇంటి కల,కార్మికుల పెర్క్స్ పై ఆదాయపన్ను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపాయలు బోనస్ ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సాధించామని తెలియజేశారు. ఐ ఎన్ టి యు సి యూనియన్ సింగరేణి సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడం, నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. నూతనంగా కమిటీలో నియమితులైన మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్,ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జి చంద్రమౌళి,మైన్స్ కమిటీలో సభ్యునిగా దావూద్ అలీ,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జనగామ శ్రీనివాస్,నాగేందర్రావు మరియు ఇతర నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్,జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య, రామారావు(ఫిట్ సెక్రెటరీ జె.వి.ఆర్ ఓసి),బాలాజీ (ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసి) నాగేశ్వరరావు(ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్ ,ఐ వి రెడ్డి, రామచందర్ , దావూద్ , నరేందర్ , ఖాజా మొయినుద్దీన్,రత్నాకర్, కలవల శ్రీనివాస్,పొట్టి కిరణ్ ,మురళి, వెంకటస్వామి,జనగామ శ్రీనివాస్,షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి సోమవారం రోజు ప్రశాంతంగా హైదరాబాద్లో నిరసన ర్యాలీ చేస్తున్న ఆశా వర్కర్ల ను అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లో నిర్బంధించారు.పోలీసులు అరెస్టులు చేసె సందర్భంగా ఆశా వర్కర్ల కు కొంతమంది కి గాయాలు అయ్యాయి. పోలీసులు అక్రమ అరెస్టులకు ఖండిస్తూ ఖమ్మం జడ్పీ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆశా వర్కర్స్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగటానికి వెళ్ళిన ఆశా వర్కర్లను రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు చేసి హైదరాబాద్లో ఆశా వర్కర్లు అని చూడకుండా కొట్టి అరెస్టు

చేయాటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రశ్నించే వారిని చూస్తె బయపడుతున్నారు.పోలీసులతొ అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైన ప్రభుత్వం ఆశా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని 18000 ఫిక్స్డ్ వేతనం అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలని డిమాండ్.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ జిల్లా నాయకులు ఝాన్సీ రమ్య విజయ నిర్మల వెంకటరామమ్మ శశిరేఖ పద్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

వేర్పుల.లాలు(లాల్ పాండు)ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: మంగళవారం,ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం కి

చెందిన లాలు(లాల్ పాండు) ఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,ఉపేందర్, కళ్లెం. శేశిరెడ్డి ,రమేష్,సురేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యతమైన విద్యుత్ సరఫరా

జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జాతి వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్షంగా .. ఖమ్మం.సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 184 పెట్టినట్లు సూపెరింటెండింగ్ ఇంజనీర్., ఇనుగుర్తి శ్రీనివాసా చారి. గారు తెలిపారు . ఇప్పటివరకు లైన్ లలో కెపాసిటర్ బ్యాంకులు 60 , 33/11 %ఖఎ% సబ్ స్టేషన్ల

వద్ద 124 బ్యాంకులు పెట్టినట్లు వివరించారు . వోల్టేజ్ లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని అన్నారు . కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్ స్టేషన్ , లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు . సబ్ స్టేషన్ లలో 1. ఎం విఏఆర్, 2. ఎం విఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, అలాగే 11 కెవి లైన్లలో 600 కెవిఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు . వ్యవసాయ పంపుసెట్లకు , పారిశ్రామిక ఫీడర్లకు లో వోల్టేజ్ వలన మో టార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు . విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా %జూశీఎవతీ టుఖ్షీతీ% (నాణ్యత) ఘనణీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు . టెక్నికల్ నష్టాలు ఘనణీయంగా తగ్గుతాయాని , పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు . పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వీటివలన ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే కంకణ బద్ధులై పనిచేస్తున్నామని స్పష్టం చేశారు .

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో

ఐటీ బిల్లు

మొదటిపేజీ తరువాయి..

పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖాతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు- కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి

చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు అనర్హులు. అయితే దీనికింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగు తుందని, పీఎం-కిసాన్ అన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. దీనిని రైతులకు ఉపయుక్తంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్నది. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లు- శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు.

లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు- రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్ సీడింగ్ పూర్తిచేయగా.. ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో గుర్తించిన అనర్హుల పేర్లను బట్టి వారి నుంచి రికవరీ చేస్తున్నారు.

పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి

ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి

న్యూఢిల్లీ,మార్చి25(ప్రజాజ్యోతి): మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహద పడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమథనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి బృహత్ ప్రయత్నం సాగడం ముఖ్యం. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీ య విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు- ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి.

మంచినీటి సమస్య పరిష్కారానికి కాగ్న నదే ప్రత్యామ్నాయం

నూతన పంపుహౌస్ ఏర్పాటుకు అనుమతించండి

నీటి ముంపును నివారించేందుకు చిలుక వాగు ప్రక్షాళన అవసరం

అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

సానుకూలంగా స్పందించిన మంత్రి సురేఖ

జనాభాను మించిన వలస కార్మికులు ఉన్నారు

గత పాలకుల తప్పిదంతో అన్ని సమస్యలే

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ మార్చి25 ప్రజా జ్యోతి :- తాండూరు మున్సిపాలిటీ తో పాటు మంచినీటి సరఫరా, చిలక వాగు ప్రక్షాళన వంటి కీలక అంశాలపై అసెంబ్లీ సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ద్వారా తాండూరు సమస్యలపై మరోసారి అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించడంతో రాష్ట్ర మంత్రులను తాండూరు వైపు మళ్ళించినట్లు చేశాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి . అంతేకాకుండా తాండూరు మున్సిపల్ పరిధిలో స్థానికులతో పాటు వలసదారులతో లక్షకు పైగా జనాభా నివసిస్తున్నారని అందరికీ కూడా మంచినీటి సదుపాయం కల్పించేందుకు తాండూరు పట్టణ శివారులోని కాగ్న నదిలో నూతన పంప్ హౌస్ లో కొత్త మోటర్లను అమర్చడంతోపాటు తాండూర్ పట్టణం వరకు నూతన పైపులైను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ప్రస్తుతం

తాండూరు ప్రాంతానికి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ తాగునీరు సరిపడెంతగా రావడంలేదని చెప్పారు. ఇతర జిల్లాల నుండి వస్తున్న మిషన్ భగీరథ సరఫరా ఏ క్షణమైన ఆగితే పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు . అయితే గతంలో కాగ్నానదిలోని పంపుహౌస్ ల ద్వారా తాగునీరు సరఫరా జరిగేదని 50 ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన పంపుహౌస్ లో మరమ్మతులకు గురైన మోటార్లను రిపేర్ చేయాల్సి వస్తే ఇతర రాష్ట్రాలపై ఆధారపడవలసిన అవసరం వస్తుందన్నారు. నూతన పైపులైన్లు, మోటర్లు అమర్చితే తాండూరు పట్టణవాసులకు శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పురాతన మోటార్ల మరమ్మత్తులకు సామాగ్రి కావాలంటే బోపాల్, హర్యానా వంటి రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే తాండూరు ప్రాంతంలో తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు నూతన పంపుహౌస్ కొత్త పైపులైన్ , మోటార్లు మంజూరు చేసేందుకు సంబంధిత మంత్రి ద్వారా నిధులు విడుదల చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా చిలుక వాగు పూర్తిగా ఆక్రమించుకోవడంతో వర్షాకాలంలో నీటిముంపుకు గురవుతున్న అనేక ప్రాంతాల ప్రజలకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు చిలుక వాగు ప్రక్షాళన ఎంతో అవసరమన్నారు.

లాభదాయక పంటలు వేయడానికి రైతులు ముందుకు రావాలి

- పంటలపై రైతులకు అవగాహన సదస్సు.

- పట్టు పరిశ్రమ అధికారి వైజయంతి కళ్యాణ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి 25(ప్రజా జ్యోతి)

శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయ పరిశోధన స్థానం మరియు రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ,వికారాబాద్ జిల్లా,వారి ఆధ్వర్యంలో వికారాబాద్ మండలం మదనపల్లి గ్రామములో ఔత్సాహిక చేమ దుంప మరియు మోరంగడ్డ మహిళా ఎస్సీ రైతులకు అవగాహన సదస్సు మరియు దుంప విత్తన

పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ మరియు ఉద్యానవన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, మహిళా ఎస్సీ రైతులకు మంగళవారం నాడు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి వైజయంతి కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ..... తెలంగాణలో చేమగడ్డ (కాలోకేసియా) మరియు మొరంగడ్డ (స్వీట్ పొటాటో)చాలా ముఖ్యమైనదని అన్నారు.తెలంగాణలో కేవలం రంగారెడ్డి జిల్లాలో మాత్రమే చేమగడ్డ సాగు చేయబడుతుందని చెప్పుకొచ్చారు. వికారాబాద్ పట్టణం పరిసర ప్రాంతం లోని అత్వెల్లీ,కొంపల్లి, మదనపల్లి,ఎర్రవల్లి మరియు పులమద్ది గ్రామాల్లోని భూములు వాతావరణం ఈ దుంప పంటలకు అనుకూలం.హైదరాబాద్ కి సమీపాన ఉండడం వలన కూరగాయల సాగు చేపట్టవచ్చు అని చెప్పారు.శివరాత్రి,రంజాన్ పండుగ సమయాల్లో మొరంగడ్డ (స్వీట్ పొటాటో) కు మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు.లాభదాయక పంటలు వేయడానికి రైతులు ముందుకు రావాలని ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను, పథకాలను అందిపుచ్చుకోవాలి అని రైతులను కోరారు.శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయ పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ వి. సురేష్,మాట్లాడుతూ....చేమగడ్డ మరియు మొరం గడ్డ సాగు వాటి యాజమాన్య పద్ధతులు గురుంచి వివరించారు.ఇవి పిండి పదార్థములను,ఖనిజాలను కలిగి, విటమిన్ ఎ మరియు బిలను కలిగి ఉంటుందని,మానవ పోషణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని చెప్పారు.తక్కువ కాల పరిమితి లో ఎక్కువ ఉత్పత్తిని ఇచ్చే ఈ కూరలను కూర గాను, పచ్చికూరగాను,ఆకులను పశువుల దాణా గాను మరియు ఆల్కహాల్ తయారీ లోనూ ఉపయోగిస్తారని తెలిపారు.దుంప రైతులకు సాగులో సలహాలు,సూచనలు అందించినారు.ఇవి ఉష్ణ మండల పంటలు,ఈ పంటకు ఎప్పుడూ తేమ భూమిలో అధికంగా ఉండాలని వివరించారు.నేలలు,వాటి తయారీ ని వివరించారు.తెలంగాణలో చేమగడ్డ ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు నాటడానికి అనుకూలమని తెలిపారు. మంచి పద్ధతులతో తోటను నాటినచో మంచి దిగుబడిని పొందవచ్చును అని అన్నారు.మార్కెట్ లో వీటికి ఏ ఇబ్బంది లేని మార్కెట్ సదుపాయాలు కలవని తెలిపారు.శాస్త్రవేత్త డాక్టర్ వీర సురేష్ మాట్లాడుతూ.....చేమదుంపలోనీ శతముఖి,భావపురి వంటి రకాలు, వాటి దిగుబడి నీ వివరించారు.అలాగే మొరంగడ్డ లోని సామ్రాట్, కిరణ్ రకాలు, వాటి దిగుబడిని తెలిపారు.చేమదుంప పంట దుంపలతో,మొరంగడ్డ పంట తీగలతో నాటబడుతుందని చెప్పారు.ఈ పంటల్లో చేపట్టాల్సిన అంతరకృషి చర్యలు, వేసుకోదగిన అంతర్పంటలు,కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.ఈ పంటల్లో విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి, వీటితో తయారు చేసుకొనే పదార్థాల గురించి వివరించారు.రైతులు కూడా మాట్లాడుతూ...తమ అనుభవాలు మిగితా రైతులతో పంచుకున్నారు.

సదస్సు ముగింపులో రైతులకు చేమగడ్డ విత్తనాలను మరియు మోరంగడ్డ కటింగ్స్ పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో రైతులు హన్మంతు,అశోక్,ఉద్యాన అధికారులు,కూరగాయ పరిశోధన స్థానం,రాజేంద్రనగర్ ఏఈఓ ప్రశాంత్ మరియు కుమార్ మరియు ఇతర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివాలయ ఆశ్రమ వార్షికోత్సవం

ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరం నడవాలి

శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి

ఆంజనేయ స్వామికి లక్ష తమలార్చన, మినపవడల నివేదన

కొల్చారం (ప్రజాజ్యోతి)

పరమాత్ముని తరించాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉ

న్నప్పుడే భగవంతుని చేరుకోగలుగుతామని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి , శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి స్పష్టం చేశారు.మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో మంగళవారం శివాలయ, ఆశ్రమ 5 వ వార్షికోత్సవ సందర్భంగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సాహరణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.108 ఒక వంద ఎనిమిది లీటర్ల ఆవు పాలతో శివాలయంలోని శివలింగానికి పాలాతో అభిషేకం చేశారు, లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ. 1000 మినప వడలతో ఆంజనేయ స్వామికి నివేదన చేశారు. ఈ సందర్భంగా స్వామివారు ప్రసంగిస్తూ లోకకళ్యాణార్థమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పరమాత్ముని సేవలో నిరంతరం ఉండాలని వివరించారు.

ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక బాటలో నడిపించాలన్నదే ఆకాంక్ష అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ మహత్కార్యం లో భక్తులు, ప్రజలు పాల్గొని అభిషేకం,ఆంజనేయస్వామికి సామూహికంగా తమలార్చనలు చేశారు.ఆలయ ప్రాంగణమంతా శివ నామ స్మరణతో మారు మ్రోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ, భజన మండలి సభ్యులు సంఘమేశ్వర్,పాండు రంగా చారి,వీరేశం, వెంకటరమణ రాజిరెడ్డి,ప్రభాకర్,ఆంజనేయులు, ఆరు గొండ శ్రీధర్, మురళీధర్, రాజగౌడ్, ఆంజనేయులు,చిన్న రాములు, దశరత్,చెన్నయ్య , సంతోష్, రఘు, బొజ్జ వీరేశం,సంజీవ్ రావు,సిద్దిరా ములు,సంతోష్, నాగేందర్,ఆనంద్, రామానుజం, బాలరాజు,అంజయ్య, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు- తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు.కాగా, ఈ నెల 20వ తేదీన బీజాపూర్, కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

మొదటిపేజీ తరువాయి..

జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ కమ్రంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు.

మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

హోంశాఖ నా ఫేవరేట్

మొదటిపేజీ తరువాయి..

పదవి అంటే ఇష్టమన్నారు. ఏ పదవి వచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తాని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు.. నిన్న ఢిల్లీలో సీరియస్ గానే కేబినెట్ పై చర్చ జరిగినట్లు ఉందన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం దాదాపుగా ఖరారు అయింది. ఉగాది నాటికి విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం. గత ఏడాదిన్నరగా విస్తరణకు సంబంధించి అనేక ఊహగానాలు వినిపించినప్పటికీ తాజాగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. క్యాబినేట్ విస్తరణతో పాటు ఇతర పదవులు... నామినేటెడ్ పోస్టుల నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో పార్టీ ఆగ్రనేతలతో భేటీ అయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరంతా రాహుల్ గాంధీ, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నాలుగు మంత్రి పదవులు ఎవరికి ఇవ్వలని నిర్ణయం తీసుకున్నారో తెలియాల్సి ఉంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967